జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 12 సంచిక 266 విశాఖపట్నం | శనివారం 12 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

# ముగిసిన జగన్ ఢిల్లీ పర్యటన





ఢిల్లీ,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటన ముగించుకుని 3 గంటల ప్రాంతంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. అనంతరం గన్నవరం నుండి రోడ్డు మార్గంలో తాడేపల్లి నివాసానికి బయలుదేరారు. సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటన సందర్భంగా కేంద్ర మంత్రులు అమిత్‌షా, పీయూష్ గోయల్, షెకావత్, జవదేకర్, ధర్మేంద్ర ప్రధాన్, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ రాజీవ్ కుమార్‌లను కలిశారు. వారితో రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను సీఎం చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తామని కేంద్ర మంత్రులు హామీ ఇచ్చారు.

**కేంద్ర రైల్వే మంత్రి పీయూష్ గోయల్‌తో సీఎం జగన్ భేటీ**

కేంద్ర రైల్వే మంత్రి పీయూష్ గోయల్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం భేటీ అయ్యారు. రాష్ట్ర సివిల్ సప్లైకు రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని పీయూష్ గోయల్‌ను కోరారు. 2020-21 రబీ సీజన్‌కు ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్న సీఎం జగన్.. సకాలంలో రైతులకు పేమెంట్లు అందేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రబీ ధాన్యం సేకరణ చురుగ్గా సాగుతుందని, బకాయిలు విడుదల అత్యంత అవసరమని స్పష్టం చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో భాగంగా బియ్యం సబ్సిడీ బకాయిలు చెల్లించాలని, కేంద్రం నుంచి రావాల్సిన రూ.3,229 కోట్ల బకాయిలు విడుదల చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉంచితే, కోవిడ్ వల్ల రాష్ట్రంలో తలెత్తిన పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఏపీ ప్రభుత్వం చేపట్టిన చర్యలను సీఎం వైఎస్ జగన్ వివరించారు. 2015 డిసెంబర్ వరకు జాతీయ ఆహార భద్రత చట్టం కింద ఏపీలో 1.29 కోట్ల రేషన్‌కార్డుదారులకు ప్రతినెల బియ్యం కేటాయిస్తున్నారని, 2015 డిసెంబర్ తర్వాత 2011 జనాభా లెక్కలను పరిగణలోకి తీసుకుని గ్రామీణ ప్రాంతాల్లో 60.96% కుటుంబాలకు, పట్టణాల్లో 41.14% కుటుంబాలకు మాత్రమే పరిమితం చేసి బియ్యం ఇచ్చేలా సూత్రాన్ని అమలు చేస్తున్నారని పీయూష్ గోయల్‌కు తెలిపారు. దీని వల్ల రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతోందని సీఎం జగన్ తెలిపారు. ముందుగా కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో సీఎం వైఎస్ జగన్ భేటీ అయ్యారు. కాకినాడ పెట్రో కాంప్లెక్స్, పెట్రో వర్సిటీ ఏర్పాటుపై కేంద్రమంత్రితో సీఎం చర్చించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేయాలని ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం కోరారు. సుమారు గంట పాటు భేటీ కొనసాగింది. సీఎం వైఎస్ జగన్ వెంట ఎంపీలు విజయసాయిరెడ్డి, మిథున్‌రెడ్డి, సీఎస్ ఆదిత్యనాథ్ ఉన్నారు.

**కేంద్ర ఉక్కుశాఖ మంత్రితో సీఎం జగన్ భేటీ**

కేంద్ర ఉక్కుశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భేటీ ముగిసింది. కాకినాడ పెట్రో కాంప్లెక్స్, పెట్రో వర్సిటీ ఏర్పాటుపై కేంద్రమంత్రితో సీఎం చర్చించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలిపివేయాలని ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సూచించిన ప్రత్యామ్నాయాలను సీఎం మరోసారి వివరించారు. కాకినాడ ఎస్ఈజెడ్‌లో పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటును వేగవంతం చేయాలని కోరారు. వయబిలిటీ గ్యాప్ ఫండ్ విషయంలో (మిగతా 2లో..)

## వివేకా కేసు వేగవంతం

కడప: వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో సీబీఐ విచారణ 5వ రోజు కొనసాగుతోంది. ఈ కేసు విచారణను సీబీఐ అధికారులు వేగవంతం చేశారు. వివేకా కేసులో అనుమానమున్న వారిని సీబీఐ ప్రశ్నిస్తోంది. రెండు బృందాలుగా సీబీఐ ఈ కేసుని విచారిస్తోంది. ఓ బృందం కడప సెంట్రల్ జైలు కేంద్రంగా, మరో బృందం పులివెందులలో విచారణ చేపట్టనుంది.

## శ్రీవారిని దర్శించుకున్న సుప్రీమ్ కోర్టు చీఫ్ జస్టిస్ ఎన్వీ రమణ దంపతులు



తిరుమల,జూన్11(ప్రజాపాలన ప్రతినిధి ):శుక్రవారం ఉదయం తిరుమల శ్రీ వారిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్. ఎన్.వి.రమణ దంపతులుదర్శించుకున్నారు. తిరుమల శ్రీ వారి దర్శనార్థం ఆలయ మహా ద్వారం వద్ద కు చేరుకున్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్. ఎన్.వి. రమణ దంపతులకు తిరుపతి, తిరుమల దేవస్థానం ఛైర్మన్ వై.వి. సుబ్బారెడ్డి, , టిటిడి ఈవో డా.జవహర్ రెడ్డి, స్వాగతం పలుకగా ఆలయ సాంప్రదాయం ప్రకారం వేద పండితుల ఆశీర్వాదం తో ఆల యం లోకి వెళ్లి శ్రీవారిని దర్శించు కున్నారు.శ్రీ వారి దర్శనానంతరం రంగ నాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వాదాలతో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం చీఫ్ జస్టిస్ దంపతులు బేడీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు.సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ వెంట రమణ, ఏపీ హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ కె. లలిత కుమారి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర బాబు, తిరుపతి అదనపు జిల్లా జడ్జి వై.వీర్రాజు, ప్రోటోకాల్ మేజిస్ట్రేట్ పవన్ కుమార్,తిరుపతి శాసన సభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి ఉన్నారు. ఈ కార్య క్రమంలో టిటిడి అదనపు ఈవో ధర్మా రెడ్డి, సివిఎస్ఓ గోపీనాథ్, తిరుపతి అర్బన్ ఎస్.పి వెంకట అప్పల నాయుడు పాల్గొన్నారు.

## డిఎస్సీ-2008 అభ్యర్థులకు సర్కార్ గుడ్ న్యూస్



అమరావతి,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: 2008 డీఎస్సీ అభ్యర్థులకు ఏపీ గవర్నమెంట్ గుడ్ న్యూస్ అందించింది. అప్పట్లో పరీక్షలు రాసిన అభ్యర్థుల్లో 2,193 మందికి పోస్టింగులు ఇవ్వనున్నట్లు రాష్ట్ర సర్కార్ ప్రకటించింది. ఈ మేరకు మీడియా సమావేశంలో మాట్లాడిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేశ్ శుక్రవారం వెల్లడించాడు. వీరి సదరు అభ్యర్థుల కోసం ప్రత్యేక నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు చెప్పారు. 'మొత్తం 2,193 మంది అర్హులకు ఎస్‌జీటీ పోస్టింగులివ్వాలని సీఎం జగన్ నిర్ణయించారు. మినిమమ్ టైమ్ స్కేల్ విధానంలో పని చేసేందుకు అభ్యర్థులు రాత పూర్వకంగా అంగీకారం తెలిపాం. ప్రత్యేక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కేవలం డీఎస్సీ-2008 అభ్యర్థులకు మాత్రమే ఈ అవకాశం కల్పించాం. దీనికి సంబంధించి త్వరలోనే జీవో విడుదల చేస్తాం' అంటూ మంత్రి ఆదిమూలపు వెల్లడించాడు.

## టీఎంసీలో చేరిన ముకుల్ రాయ్



కోల్‌కతా,,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: బీజేపీ నేత ముకుల్ రాయ్ తిరిగి తృణమూల్ కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఆయనతో పాటు ఆయన కుమారుడు సుభ్రాంషు రాయ్ కూడా బీజేపీలో చేరారు. సీఎం మమతా బెనర్జీ సమక్షంలో ఆయన తిరిగి తృణమూల్‌లో చేరారు. ఈ సందర్భంగా సీఎం మమతా బెనర్జీ మాట్లాడుతూ... "కుమారుడు తిరిగి సొంతింటికి చేరుకున్నాడు. ముకుల్ రాయ్ ఇంటి పిల్లవాడు. తిరిగి ఇంటికి వచ్చేశాడు. ఆయనను సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను. పార్టీలో చాలా ముఖ్యమైన పాత్రను పోషించబోతున్నారు. బీజేపీలో చాలా దోపిడీ ఉంది. అందులో మనగలగడం ఇబ్బందే" అని మమత వ్యాఖ్యానించారు.మరోవైపు కృష్ణా నగర్ శాసన సభ్యత్వానికి ముకుల్ రాయ్ రాజీనామా చేయనున్నట్లు సమాచారం. అక్కడి నుంచి ఆయన కుమారుడు సుభ్రాంషు రాయ్ బరిలోకి దిగుతున్నట్లు సమాచారం. అయితే తృణమూల్‌లోకి రాక మునుపు ముకుల్ రాయ్ నాలుగు సార్లు సీఎం మమతతో ఫోన్లో చర్చించారు. లెక్క ప్రకారం ఎన్నికల కంటే ముందే ముకుల్ తృణమూల్‌లో చేరిపోవాలని భావించారు. బీజేపీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్‌తో ఆయనకు పొసగక పోవడమే ఇందుకు కారణం. అయినా, కొన్ని రోజుల పాటు ముకుల్ బీజేపీలోనే ఉండిపోయారు.



## వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యత

**వ్యవసాయ కమిషనర్ అరుణ్‌కుమార్**

అమరావతి,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యాంత్రీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని వ్యవసాయ కమిషనర్ అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతు భరోసా కేంద్రాల స్థాయిలో జూన్ నెలాఖరుకు యంత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. రైతు సంఘాల ద్వారా 3,250 వైఎస్సార్ యంత్ర సేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జులై 8న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. రైతులకు సబ్సిడీ అందజేస్తారని తెలిపారు. నాణ్యమైన యంత్ర సామగ్రిని సరైన ధరలకు రైతులకు అందించాలని కంపెనీలను ఆయన ఆదేశించారు. సహకరించక పోతే కంపెనీల డీలర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని ఆయన హెచ్చరించారు.

## రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా జగన్ ఢిల్లీ పర్యటన

### ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటన జరిగిందని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఢిల్లీలో ఐదుగురు కేంద్రమంత్రులను సీఎం జగన్ కలిశారని, రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రస్తావించారని చెప్పారు. రాజకీయాలతో ఈ సమావేశాలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. " గతంలో ఢిల్లీ పర్యటనల్లో చంద్రబాబు చీకటి ఒప్పందాలు చేసుకునేవారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే నాడు చంద్రబాబు ఢిల్లీ పర్యటనలు జరిగాయి. సీఎం జగన్ ఢిల్లీ పర్యటనపై ఎల్లో మీడియా హడావుడి చేసింది. హోంమంత్రి అపాయింట్‌మెంట్ వాయిదా పడితే అది తప్పా?. రాష్ట్ర ప్రయోజనాలకే సీఎం జగన్ ప్రాధాన్యత ఇస్తున్నారు. గత ప్రభుత్వంలో పోలవరం పనులు ముందుకు సాగలేదు. కరోనా సమయంలో కూడా పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పుడు పోలవరం పనులు ఒక యజ్ఞంలా సాగుతున్నాయి. అభివృద్ధి వికేంద్రీకరణ జరగడం ఖాయం. సీఎం జగన్ విజన్‌తో తీసుకున్న నిర్ణయం అమలవుతుంది. అభివృద్ధి వికేంద్రీకరణపై కేంద్ర సాయం కూడా ఉంటుంది" అని అన్నారు. విభజన హామీలపై సుప్రీం జడ్జిని పెట్టి పరిష్కరించాలని కోరుతున్నామన్న సజ్జల.. ఆనాడు బీజేపీ, కాంగ్రెస్ కలిసి గొంతు కోసాయన్నారు. ఇప్పుడు వాళ్లే బాధ్యత తీసుకుని న్యాయం చేయాలని సజ్జల కోరారు. రఘురామకృష్ణరాజు కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని, అందుకే తమ పార్టీ ఎంపీలు చర్యలు తీసుకోవాలని కోరారన్నారు.

మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం
1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.
సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ఆ బ్రహ్మ మనుషులకు ప్రాణం పోస్తే.. ఈ బ్రహ్మారెడ్డి జీవం పోస్తున్నారు...!

- బ్రహ్మ స్వరూపుడు బత్తుల బ్రహ్మారెడ్డి
- బత్తుల బ్రహ్మారెడ్డి సామాజిక సేవలు ప్రశంసనీయం
- బత్తుల సర్వీసు ట్రస్టు ద్వారా పలు సేవా కార్యక్రమాలు
- లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేవడుతున్న బత్తుల బ్రహ్మారెడ్డి
- నిత్యావసర వస్తువుల పంపిణీ, ఫ్రంట్‌లైన్ వర్కర్స్‌కు సముచిత సన్మానం




చీరాల(ఒంగోలు),జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: భగవంతుడు బ్రహ్మ మనుషులకు ప్రాణం పోస్తే, ఆపన్నులైన ఆ మనుషుల ఆకలిని తీరుస్తూ, తన వంతు వారికి చేయూతను అందిస్తూ, బత్తుల బ్రహ్మారెడ్డి పలు సామాజిక సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ, చేయూతను అందిస్తూ, ఆ మనుషులకు జీవం పోస్తున్నారు. ఆకలిగా ఉన్నవారికి అన్నదానం, ఇబ్బందుల్లో ఉన్న వారికి ఆర్థిక చేయూత, పేద విద్యార్థులకు విద్యాదానం, తదితర లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న , బత్తుల బ్రహ్మారెడ్డి బ్రహ్మ స్వరూపుడు అనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. - కరోనా కష్టకాలంలో రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి బత్తుల సర్వీస్ ట్రస్ట్ ఏర్పాటుచేసి, ట్రస్టు ద్వారా చేపడుతున్న పలు సామాజిక సేవాకార్యక్రమాలు, ప్రజల ప్రశంశలను అందుకుంటు న్నాయి. ట్రస్ట్ అధ్యక్షునిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ బత్తుల బ్రహ్మారెడ్డి నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలలో భాగంగా, వేటపాలెం మండలం కొత్తపేట గ్రామం పంచాయతీ పరిధిలోని, లక్ష్మీ శ్రీనివాస హౌసింగ్ కాలనీ కాపలాదారులు ఏడుగురికి, పారిశుధ్య కార్మికులు నలుగురికి, వార్డు వాలంటీర్, కాలనీ పూజారి, ఏఎన్ఎం మరియు ఆశా వర్కర్ మొత్తం 15 మందికి, ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు విలువ చేసే నిత్యవసర వస్తువులను గురువారం పంపిణీ చేశారు .కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి, తమ సేవలను అందజేస్తున్న , వార్డు వాలంటీర్ రామాంజనేయులు, ఏ ఎన్ ఎం విజయ కుమారి, ఆశా వర్కర్ హెప్సిబా లను అభినందించి, వారిని సముచితంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి వడలి రాధాకృష్ణ, ఉపాధ్యక్షులు సింహాద్రి యలమందా రెడ్డి, ప్రముఖ కవి బీరం సుందరరావు, ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అదుపుతప్పి మినీ వ్యాన్ బోల్తా



భీమడోలు,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు ఫైర్ స్టేషన్ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం నెలకొంది. విజయవాడ నుండి సేమియా లోడుతో వస్తున్న అశోక్ లేలాండ్ మినీ వ్యాన్ అదుపుతప్పి బోల్తా కొట్టింది. డ్రైవర్ కొద్దిపాటి గాయాలతో బయటపడ్డాడు. అతన్ని విచారించగా వర్షం కురవడంతో బ్రేక్ వేసిన వాహనం ఆగలేదని దీంతో పక్కనే ఉన్న హెచ్చరిక బోర్డును ఢీకొట్టి పల్టీ కొట్టిందన్నాడు. హెచ్చరిక బోర్డు లేకుంటే తన ప్రాణాలు పోయేయని అన్నాడు.

## అయ్యదేవర ఇందిరా ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామజూన్11 ప్రజాపాలన: పట్టణంలోని వైయ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యదేవర కన్నబా బు ధర్మపత్ని స్వర్గీయ అయ్యదేవర ఇందిరా ప్రధమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం స్వర్గీయఇందిరా ప్రధమ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు ప్రజా వినియోగార్థం ఏర్పాటుచేసిన వైకుంఠ రథాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వైయస్ఆ ర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు

## పాత్రికేయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత మన్నె శ్రీనివా సరావు

జగ్గయ్యపేటజూన్11ప్రజాపాలన: ప్రస్తుతం కరోనా మహమ్మారి నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా పాత్రికేయు లు ఫ్రెంట్ లైన్ వారియర్స్ గా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా,సమాజంలో జరుగుతున్న ప్రతి విషయాని అనుక్షణం ప్రజలకు అందజేస్తూ,ప్రజా శ్రేయ స్సు కు ముందుండి ఫ్రంట్లైన్ వారియర్స్ గా ఉన్నార ని,కోవిడ్ సమయంలో అనేక ఇబ్బందులను ఎదు ర్కొంటూ పాత్రికేయులు జీవనం సాగిస్తున్నారు.ఈ తరుణంలో బీజేపీ పార్టీ తమ వంతుగా నియోజకవ ర్గంలోని పాత్రికేయులందరికీ నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన్నట్లుగా భారతీయ జనతా పార్టీ సీనియ ర్ నేత మన్నె శ్రీనివాసరావు తెలియజేశారు.ఈ కా ర్య క్రమంలో పాత్రికేయులతో పాటు భారతీయ జనతా పార్టీ విజయవాడ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రపుల్ల శ్రీ కాంత్,రూరల్ మండల అధ్యక్షుడు కిషోర్ బాబు,టౌన్ ప్రధాన కార్యదర్శి గోలి రాఘవ,ఏపిజేయఫ్ అధ్యక్షు లు కాకరపతి రమేష్,కార్యదర్శి కళ్యాణపు సూర్యప్ర కాశరావు తదితరులు పాల్గొన్నారు.ముందుగా భార తీయ జనతా పార్టీ విజయవాడ జిల్లా ప్రధాన కార్య దర్శి ప్రపుల్ల శ్రీకాంత్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి వారికి ఏపిజేయఫ్ పాత్రికేయుల సభ్యులు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేసారు.



## దుగ్గిరాల చరిత్ర, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం



చీరాల(ఒంగోలు) :చీరాల పేరాల ప్రజా ఉద్యమాన్ని , నిస్వార్థంగా ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చి, అన్నీ తానై నడిపించిన మహోన్నత వ్యక్తి, నిస్వార్థ దేశభక్తుడు, ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య అని , వివేకానంద సేవా సమితి అధ్యక్షులు సర్వి శెట్టి సుబ్బరామయ్య అన్నారు. వివేకానంద సేవా సమితి కార్యాలయంలో, ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య వర్ధంతి సందర్భంగా, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ , చీరాల పేరాల ప్రజా ఉద్యమాన్ని విజయవంతంగా నడిపించి, బ్రిటిష్ వారి పై విజయం సాధించిన సాహస దేశభక్తుడు ఆంధ్ర రత్న దుగ్గిరాల అన్నారు. చీరాల పేరాల ఉద్యమం ద్వారా, స్వాతంత్ర సమరంలో చీరాల కు ప్రత్యేక గుర్తింపును తీసుకు వచ్చిన దుగ్గిరాల చరిత్ర, ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి అధ్యక్షులు సర్వి శెట్టి సుబ్బరామయ్య , కొత్తూరు ప్రభాకరరావు, చేబ్రోలు తిరుమల రావు, రేణుక, ప్రముఖ కవి డాక్టర్ బీరం సుందరరావు, వివేకానంద సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ ఉద్యోగులను యాజమాన్యాలు ఆదుకోవాలి:ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి

కందుకూరు,జూన్11(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉద్యోగులను ఆపద సమయంలో ఆదుకోవాల్సింది ఆయా యాజమాన్యలేనని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి చెప్పారు. శుక్రవారం స్థానిక జనార్ధనస్వామి ఆలయంలోని సమావేశ మందిరంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ కందుకూరు డివిజన్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆర్యవైశ్య మహాసభ అందిస్తున్న బియ్యం, సరుకులు పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా విచ్చేసి ఉపాధ్యాయులకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థుల వద్ద ఫీజులు అధికంగా వసూలు చేస్తూ వారికి పాఠాలు చెప్పే ఉపాధ్యాయుల నరాల అంచుల్లోని రక్తాన్ని పీల్చి వారిని ఆపద సమయంలో ఆదుకోకపోవడం బాధాకరమన్నారు. యాజమాన్యాలు లాభాలు సాధించడానికి తమ శ్రమను వెచ్చిస్తున్న ఉద్యోగుల బాగోగులు పట్టించు కోవడం కూడా యజమాన్యాల బాధ్యత అన్నారు. ఎవరు చేయాల్సిన సహాయం వారు చేయకుండా ప్రభుత్వాలను విమర్శించడం సరికాదన్నారు. కరోనా క్లిష్ట పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతూనే ఉందన్నారు. లెక్కకు మించిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు ఆర్థికంగా ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందని మహీధర్ రెడ్డి చెప్పారు. ప్రైవేట్ సంస్థల్లో పనిచేసే ఉపాధ్యాయుల ఆకలి తీర్చడానికి ఆర్యవైశ్య మహాసభ ముందుకురావడాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ప్రస్తుతం కేసులు తగ్గుముఖం పడుతున్నా మూడవ దశ ప్రమాదం పొంచివుందని హెచ్చరించారు. కందుకూరు నియోజకవర్గంలో లాక్ డౌన్ విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నందున ఫలితాలు అనుకూలంగా వచ్చాయని చెప్పారు.బాధితులకు సహాయం చేయడంలో ఆర్యవైశ్య సంఘంతో పాటు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చి సహాయం అందించింది మన శ్రేయస్సు కోసమేనన్నారు.ఈ ఆపద సమయంలో తాను నియోజకవర్గంలోని ప్రజలను ఆదుకోవాలని పిలుపు నివ్వగా నియోజకవర్గంలోని సంస్థలు, వదాన్యులు 8కోట్ల రూపాయల మేర నిధులను వైద్య ఇతర కార్యక్రమాలకు అందివ్వడం గొప్ప కార్యమన్నారు. కందుకూరు నియోజకవర్గం ఆపదలో వున్నవారిని ఆదుకునే గొప్ప మనసున్న వారు కావడం మన అదృష్టమన్నారు. కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షులు రఫీ, ఆ పార్టీ ముఖ్యనాయకులు గణేశం గంగిరెడ్డి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు చీదెళ్ల వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 14,15న మునిసిపల్ కార్మికుల సమ్మె



నరసరావుపేట,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: కరోన రక్షణ పరికరాలు, కరోనా బారిన పడిన వారికి మెరుగైన వైద్యం, హెల్త్ అలవెన్స్, జీతాల బకాయిలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ ఖాతాలలో బకాయిలు చెల్లింపు, ఆప్కాస్ నుండి మినహాయింపు పర్మినెంట్ చేసిన తర్వాతే సచివాలయాలకు బదలాయింపు, పెరిగిన పట్టణీకరణ కు తగ్గట్లుగా సిబ్బంది సంఖ్య పెంపు, ఇంజనీరింగ్ కార్మికులకు మరియు స్కూల్ స్వీపర్స్ కు జీతాలు పెంపు, %ంఎఆశ్రీశ్రీవస ంవఎఆ ంఎఆశ్రీశ్రీవస% వేతనాలు తదితర సమస్యల పరిష్కారం కోసం ఈనెల 14 ,15 తేదీలలో (సోమ మంగళ వారం) రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రెండు రోజుల సమ్మెకు వెళుతున్నట్టు నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. మున్సిపల్ పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులు మరియు స్కూల్ స్వీపర్ల సమస్యలు దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకోవడం లేదు, ఈ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రెటరీ కి మరియు సి డి ఎం ఎం ఏ కు పలు దఫాలుగా విన్నవించిన ఫలితం లేని కారణంగా 20-5-2021 వ తేదీన ప్రభుత్వ ఉన్నత అధికారులకు సమ్మె నోటీసులు అందజేసిన నేటికీ అధికారుల వైపు నుండి ఏమాత్రం స్పందన లేని కారణంగా గత్యంతరం లేని పరిస్థితుల్లో ఈ నెల 14 ,15 తేదీలలో సమ్మెలోకి వెళుతున్నట్లు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సి ఐ టి యు నరసరావుపేట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తాతపూడి మల్లయ్య, డి యోహాన్ లు అన్నారు. ఈ సమ్మె వల్ల ప్రజలకు కలిగే అసౌకర్యానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలియజేశారు. ఇప్పటికైనా పై అధికారులతో చర్చించి మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్ష కార్యదర్శులు పులిగుజ్జు రాజు, సిలార్ మసూద్, షేక్ చిన్న అల్లాబక్షు లు పాల్గొన్నారు.

## ముగిసిన జగన్ ఢిల్లీ పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంపై భారం లేకుండా చూడాలన్నారు. ఏపీలో కచ్చితంగా పెట్రో కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రికి కేంద్రమంత్రి తెలిపారు. వయబిలిటీ గ్యాప్ ఫండ్ విషయంలో ధర్మేంద్ర ప్రధాన్ సానుకూలత వ్యక్తం చేశారు. వచ్చేవారం ఏపీ సీఎస్, పెట్రోలియం కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేస్తామని సీఎంకు కేంద్ర మంత్రి చెప్పారు.విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని పునరాలోచించాలని, దాదాపు 20 వేల మంది ఉద్యోగులు ఉపాధి పొందుతున్నారని కేంద్రమంత్రికి సీఎం తెలిపారు. ఉద్యమంలో 32 మంది ప్రాణ త్యాగంతో విశాఖ ఉక్కు వచ్చిందన్నారు. 2002-15 మధ్య స్టీల్‌ప్లాంట్ మంచి పనితీరు కనబరిచిందని కేంద్రమంత్రికి సీఎం జగన్ తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ఆధ్వర్యంలో 19,700 ఎకరాల భూమి ఉందని, స్టీల్‌ప్లాంట్‌కు ప్రస్తుతం 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యం ఉందని వివరించారు. గడ్డు పరిస్థితుల దృష్ట్యా 2014-15 నుంచి స్టీల్‌ప్లాంట్‌కు కష్టాలు వచ్చాయని తెలిపారు.సొంతంగా గనులు లేకపోవడం వల్ల ఉత్పత్తి ఖర్చు పెరిగిపోయిందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పునరుద్ధరణకు ప్రత్యామ్నాయాలను సీఎం సూచించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంతంగా గనులు కేటాయించాలని కేంద్రమంత్రిని సీఎం కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ రుణాలను ఈక్విటీగా మార్చాలన్నారు. మార్కెట్ ధరకు కొనుగోలు చేయడం వల్ల రూ.3,472 కోట్ల అదనపు భారం పడుతుందన్నారు. ఒడిశాలో ఉన్న ఇనుప ఖనిజం గనులను విశాఖ ప్లాంట్‌కు కేటాయించాలని సీఎం కోరారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకునే విషయంలో కేంద్ర శాఖలతో కలిసి పనిచేస్తామని సీఎం అన్నారు. సెకండ్ వేవ్ నేపథ్యంలో 7 వేల మెట్రిక్ టన్నుల ఆక్సిజన్‌ను స్టీల్‌ప్లాంట్ అందించిందని.. లక్షలాది మంది ప్రాణాలు కాపాడిందని కేంద్రమంత్రికి సీఎం వైఎస్ జగన్ వివరించారు. సుమారు గంట పాటు భేటీ కొనసాగింది.

## ప్రభుత్వ వైద్యశాలలకు అసిస్ట్ సంస్థ చేయూత అభినందనీయం - డీఎస్పీ శ్రీకాంత్



చీరాల(ఒంగోలు) : ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, కరోనా కష్ట కాలంలో సైతం, పేద ప్రజలకు అండగా నిలుస్తూ, సామాజిక సేవా దృక్పథం కలిగిన అసిస్ట్ సంస్థ, ప్రభుత్వ వైద్యశాలకు సిబ్బందికి చేయూతను అందించడం అభినందనీయమని, డీఎస్పీ పి.శ్రీకాంత్ అన్నారు. కోవిడ్ బాధితులకు, చీరాల ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో, అందిస్తున్న సేవలను దృష్టిలో ఉంచుకుని, వైద్యులకు, ఆరోగ్య సిబ్బంది రక్షణ నిమిత్తం, అవసరమైన రూ 4.5 లక్షల విలువైన సామాగ్రిని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ శ్రీకాంత్ చేతుల మీదుగా ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ శేషు కుమార్ కు ఈ సామగ్రి అందజేశారు వైద్యులు వైద్య సిబ్బంది కి అవసరమైన పి పి.ఈ.కిట్లు, శానిటైజర్ లు, చేతి తొడుగులు, మాస్కులు, ఫేస్ షీల్డ్ లు, సెలైన్ స్టాండ్లు, ఆక్సీ ఫ్లో మీటర్లు, ఫింగర్ ట్రిప్ పల్స్ ఆక్సీమీటర్, ఆక్సిజన్ మాస్క్ లు మొదలైన, రూ.4.5 లక్షల విలువైన వైద్య రక్షణ సామగ్రిని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టిన, అసిస్ట్ సంస్థ నిర్వాహకులను, డీఎస్పీ శ్రీకాంత్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ శ్రీకాంత్, రూరల్ సీఐ రోశయ్య, అసిస్ట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ రామారావు, ఏరియా కోఆర్డినేటర్ దుర్గా రాణి, రాధాదేవి, మురళి, నరసింహారావు మరియు వైద్యులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి మండల సొసైటీ చైర్మన్‌గా కొమ్మిరెడ్డి.నల్ల గురువారెడ్డి

కారంపూడి..జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మండల వ్యవసాయ సహకార సొసైటీ చైర్మన్ గా కారంపూడి మండలం మిర్యాల గ్రామానికి చెందిన కొమ్మిరెడ్డి. నల్లగురువారెడ్డి ఎన్నికయ్యారు. ఈ మేరకు జిల్లా జిడిసిసి అధికారులు ఉత్తర్వులు జారీచేసినట్లు తెలుస్తుంది. ఇప్పటివరకు మండల సొసైటీ చైర్మన్ గా బొమ్మిన. అల్లయ్య కొనసాగారు. నూతనంగా ఎన్నికైన గురువారెడ్డి రైతు కుటుంబానికి చెందిన వ్యక్తి కావటంతో రైతులకు మేలు చేస్తారన్న ఉద్దేశంతో వైఎస్ఆర్ పార్టీ అధిష్టానం మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి, అయన సోదరుడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లు సొసైటీ అధ్యక్ష పదవిని నల్లగురువారెడ్డి కి కేటాయించారు. మొదటి నుంచి గురువారెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లో చురుకైనా పాత్ర పోషిస్తూ పిన్నెల్లి సోదరులకు ప్రధాన అనుచరుడిగా ఉన్నారు. మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు నల్లగురువారెడ్డి సూపరిచితుడు. నమ్ముకున్న కార్యకర్తలకు పిన్నెల్లి సోదరులు న్యాయం చేస్తారని అందుకు ఉదాహరణే తన పదవి అని నల్లగురువారెడ్డి మీడియా కు తెలిపారు. రైతు శ్రేయస్సు కోసం రైతు సంక్షేమం కోసం తన వంతు కృషిచేస్తానని అయన తెలిపారు. ఇదిఇలా ఉండగా తన నియామకానికి విశేషంగా కృషి చేసిన మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణారెడ్డి, అయన సోదరుడు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లను కలసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపినట్లు నల్లగురువారెడ్డి తెలిపారు. నల్లగురువారెడ్డి నియామకం పట్ల పలువురు వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



# గోనెగండ్లలో ఆనందయ్య మందు తయారి:డాక్టర్.యస్ ఏ యస్ ఖాద్రి




గోనెగండ్ల జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: గోనెగండ్ల, ఆయుష్ శాఖ, ప్రభుత్వ యునాని వైద్యశాల, యునాని వైద్య అధికారి డాక్టర్.ఖాద్రి ఆనందయ్య మందు తయారికి ఎంపిక కావడంతో ఎమ్మిగనూరు మెగాఫ్యాన్స్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్, గోనెగండ్ల మండల అధ్యక్షులు మాలిక్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ సంధర్భంగా డాక్టర్ ఖాద్రి మాట్లాడుతూ రాయలసీ మజోన్ పరిధి నుంచి గతవారం రోజుల క్రితం విజయవాడలో జరిగిన డేమోకు హాజరై మందు తయారీ గురించి తెలుసుకొని స్వతహాగా తయారు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల12వ తేదీ కర్నూలులో జరుగు రాయలసీమ జిల్లాల నుంచి డేమోలో పాల్గొనే కడప, కర్నూలు, అనంతపురం, జిల్లాలకు చెందిన ఆయుర్వేద/యునాని వైద్యులకు డాక్టర్ ఖాద్రి డెమో ఇస్తున్నట్లు తెలిపారు. కొన్ని మూలికలు దొరికిన కొన్ని కొనుగోలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దాతలు ముందుకు వచ్చి కొన్ని వస్తు సామగ్రిలు అందిస్తే ప్రజలకు ఆనందయ్య మందు తయారు చేసి ఉచితంగా అందిస్తామని తెలిపారు, మెగాఫ్యాన్స్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు, రాహుల్ సాగర్, మాట్లాడుతూ, ఆనందయ్య మందు తయారికి రాయలసీమజోన్ లో కర్నూలు జిల్లాలోనే గోనెగండ్ల ఎంపిక కావడం మండల ప్రజల అదృష్టం అన్నారు, డాక్టర్ ఖాద్రి, గ్రామంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు జాగ్రత్తలు పలు సూచనలు ఇస్తూ, కరోనా వ్యాధి పై గ్రామవిధుల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వారిలో ఉన్న భయాలను దూరం చేస్తూ ప్రజల మన్ననలు పొందారని గుర్తుచేశారు. కరోనా బాధితులకు ఉపశమనం కలిగించే ఆనందయ్య మందు గోనెగండ్లలో తయారు చేయడం గ్రామ ప్రజల అదృష్టం అన్నారు. మందుల తయారి సామాగ్రి అందించే దాతలు ముందుకు రావాలని కోరారు, ఈ కార్యక్రమంలో మెగాఫ్యాన్స్ సేవాసమితి సభ్యులు ఖాసీం సాహెబ్, చాంద్ బాషా, పులికొండ, పాల్గొన్నారు.

# కృష్ణాజిల్లాను బాల్యవివాహాల జిల్లాగా ప్రకటించండి

కృష్ణాజిల్లా మచిలీపట్నం జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా మచిలీపట్నం, పెదన మండల పరిధిలో యదేచ్ఛగా గుట్టుచప్పుడు కాకుండా బాల్యవివాహాలు జరుగుతున్నా అధికారులు మిన్నకుండిపోతున్నారు. ఎంతో కొంత సమాజం పట్ల బాధ్యతగల వ్యక్తులు అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ బాల్యవివాహాలు అరికట్టడంలో విఫలం చెందుతున్నారని సమాచారం. కొన్ని సందర్భాలలో సమాచారం ఇచ్చిన వ్యక్తులపైనే అక్రమ కేసులు బానాయిస్తుండటం గమనార్హం. ప్రస్తుత టెక్నాలజీ ని ఆసరా చేసుకుని అప్పటివరకు పదహారు సంవత్సరాలుగా ఉన్న బాలికకు పద్దెనిమిది సంవత్సరాలు నిండినట్లుగా ఆదార్ కార్డులు సృష్టించడం కొంత అచ్చర్యానికి గురిచేస్తుంది. మండలాలలో బాల్యవివాహాలను ఒకింత వార్డు వాలంటిర్లే ప్రోత్సహిస్తున్నారా అనిపిస్తుంది. ఉదాహరణకు ఇప్పటివరకు జరిగిన బాల్యవివాహాల రికార్డులను పరిశిలిస్తే కొన్నిచోట్ల స్వతహాగా వార్డు వాలంటీర్ బాల్య వివాహం చేసుకోగా మరికొన్ని చోట్ల వాలంటిర్ల అన్నదమ్ములు వివాహాలు చేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. జిల్లాలో బాల్యవివాహాల సమాచారం తెలియజేసిన వారిపై పెట్టిన కేసులు సంవత్సరాలు గడుస్తున్నా ఒక్క అడుగు కూడా ముందుకు పడటం లేదు. ఇంకొక అడుగు ముందుకు వేసిన అంగన్వాడిలు, వార్డు ఎం.ఎస్.కే లు, ఐ.సి.డి.యస్. అధికారులు బాల్యవివాహాల సమాచారం ఇచ్చిన వ్యక్తుల యొక్క సమాచారం, వారి సెల్ ఫోను ఆడియో ను సైతం రికార్డు చేసి వరుని కుటుంబసబ్యులకు చేరవేసి గొడవలకు కారకులవుతున్న సందర్భాలు అనేకం. బాల్యవివాహాలు జరగకుండా ప్రణాలికలు చేయడంలో విఫలం చెందుతున్న అధికారులు, చట్టంలో ఉన్న లొసుగులను తెలివిగా సోమ్ముచేసుకుంటున్న క్రిందిస్థాయి ఉద్యోగులు జిల్లాను ప్రథమ స్థాయినుండి క్రిందిస్థాయికి వేట్టివేశారని నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా కృష్ణాజిల్లా పట్ల తప్పు సమాచారాన్ని ప్రభుత్వానికి చేరవేస్తున్న అధికారులు వాస్తవాలను వెల్లడించాలని, కృష్ణాజిల్లాను బాల్యవివాహాల జిల్లాగా ప్రకటించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# పోలీసుల దాష్టీకానికి గురైన లక్ష్మీ అపర్ణకు ప్రభుత్వమే ఉద్యోగం ఇవ్వాలి

**కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి డిమాండ్**

ఒంగోలు,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖపట్నంలోని అపోలో వైద్యశాలలో ఉద్యోగం చేస్తున్న లక్ష్మి అపర్ణపై పోలీసులు జరిపిన దాష్టీకం కారణంగా వుద్యోగం కోల్పోయిన ఆమెకు ప్రభుత్వమే ఉద్యోగం ఇవ్వాలని కుల వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సుగా వుద్యోగం చేస్తున్న లక్ష్మి అపర్ణ విధులు ముగించుకొని వస్తుండగా పోలీసులు అడ్డగించి ఆమెపై వారు చేసిన దాష్టీకం సామాజిక మాధ్యమాలలో అందరూ చూసిందే. విశాఖపట్నం పోలీసులు చలానా వేసి, చిత్ర హింసలు పెట్టిన లక్ష్మి అపర్ణను అపోలో హాస్పిటల్ యాజమాన్యం ఉద్యోగం నుంచి తొలగించడం సిగ్గు చేటు విషయమన్నారు, అపోలో హాస్పిటల్ లో పని చేస్తూ విధి నిర్వహణలో ఉండి ఇంటికి వస్తున్న దళిత ఉద్యోగిని లక్ష్మి అపర్ణ వాహనానికి చలానా వేసిన పోలీసులను ప్రశ్నించినందుకు అహం దెబ్బతిందని భావించి రక్షణ కల్పించాల్సిన పోలీసులు నడిరోడ్డున ఆమెను పోలీసులచే బలవంతంగా అరెస్టు చెయ్యించి రాత్రి పదకొండు గంటల వరకు పోలీస్ స్టేషన్ లో పెట్టి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపించి తమ తప్పుని కప్పిపుచ్చుడానికి పోలీసుల విధులు ఆటంకం పర్చేవిధంగా ట్రాఫిక్ కి అంతరాయం కలిగించటం వలనే అరెస్టు చెయ్యడం జరిగిందని పై అధికారులు మీడియా లో ప్రచారం చేయడాన్ని బాహ్య ప్రపంచం అంతా చూసిందన్నారు. రక్షణ కల్పించాల్సిన పోలీసులు భక్షకులుగా మారారన్నారు. లక్ష్మీ అపర్ణ చేసిన అన్యాయం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నేను ఏమి తప్పు చెయ్యలేదు. విధి నిర్వహణలో ఉండి ఇంటికి వెళ్ళుతున్నా నా బండి కి ఫైన్ వేశారు అని ఆమె ప్రశ్నించడం నేరమా? అని ఆయన అన్నారు. నేను పోలీస్ స్టేషన్ కి రానవసరం లేదు బండి తాళం ఇవ్వాలని ధైర్యంగా అడిగినందుకు అభినందనలు చెప్పాల్సిన అపోలో హాస్పిటల్ యాజమాన్యం, ఆమెను ఉద్యోగం నుంచి తొలగించడం బాధాకరం. సిగ్గు చేటు. పోలీసులు బహిరంగంగా అవమాన పరిస్తే అపోలో హాస్పిటల్ యాజమాన్యం ఉద్యోగం నుంచి తొలగించి పొట్టకొట్టి అవమానపరిసిందని మాల్యాద్రి తెలిపారు. రాష్ట్ర డిజిపి గౌతం సవాంగ్, రాష్ట్ర హోం శాఖామాత్యులు మేకతోటి సుచరిత, మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ప్రత్యక్షంగా, సమగ్రంగా పరిశీలన చేసి పోలీసులు, అపోలో హాస్పిటల్ యాజమాన్యం పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, లక్ష్మీ అపర్ణకు ప్రభుత్వమే ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

# పచ్చదనం పరిశుభ్రత పై దృష్టి పెట్టిన అంబటి

గుంటూరు, సత్తెనపల్లి, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: లిసత్తెనపల్లి నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో పచ్చదనం కొరకు శ్రీ కారం చుట్టిన అంబటి. గ్రామాల్లో పచ్చదనం-పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి.నేడు సత్తెనపల్లి మండలం భృగుబండ గ్రామంలో రోడ్లకిఇరూవైపులా చెత్త, చెదరాన్ని తొలగించి మొక్కలు నాటే కార్యక్రమానికి దగ్గరుండి పర్యవేక్షించిన పాల్గొన్న అంబటి. ఈ దిశగా గ్రామస్థులు,పార్టీ నేతల కు పచ్చదనం పరిశుభ్రత పై పలు సూచనలు చేసిన అంబటి. భృగుబండ గ్రామంలో గ్రామ ప్రజలు,నాయకులు కు స్వచ్ఛ భృగుబండ గ్రామం కోసం పలు సూచనలు చేసిన అంబటిగ్రామస్థులు రోడ్లు కు ఇరువైపులా చెత్త, చెదరాన్ని తొలగించుకొని చెట్లు నాటడంలితొలగించిన చెత్తను,మరియు గ్రామంలో ఇళ్ల లోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త గా వేరు చేసి అధికారులు సహకారంతో సాలీడ్ వెస్ట్ కు తరలించడం.గ్రామంలో రోడ్డుకిరువైపుల నాటిన చెట్లను ఫొటోలకు పరిమితం కాకుండా.. నిత్యం నీళ్లు పోస్తూ..చెట్లను వృక్షాలు గా పెంచే బాధ్యత తీసుకోవడం.

# లాక్ డౌన్ నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలు జప్తు ఎస్సై సంపత్ కుమార్ హెచ్చరిక

సింగరాయకొండ, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మూడవ దశ హెచ్చరికల నేపథ్యంలో కరోనా కట్టడి చేయడం లో ప్రజలు భాగస్వాములు కావాలని లాక్ డౌన్ అమలు లో ఉంటుందని సింగరాయకొండ ఎస్ఐ సంపత్ కుమార్ చెప్పారు. నిబంధనలు కఠినంగా అమలుచేస్తామన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించి వాహనాల పై తమ ఇష్టానుసారంగా రోడ్డుమీద కి వస్తే వాహనాలు జప్తు చేస్తామని ఆయన హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల తో మండల టాస్క్ ఫోర్స్ కమిటీ సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో పగటి పూట కర్ఫ్యూ సడలింపు కొనసాగు తుందని,మధ్యాహ్నం 12 గంటల నుండి సంపూర్ణ లాక్ డౌన్ అమలు లో ఉంటుందన్నారు. దాని లో భాగంగానే శుక్రవారం నుండి సింగరాయకొండ తో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని గ్రామాలలో లాక్ డౌన్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల టాస్క్ ఫోర్స్ కమిటీ నిర్ణయించినట్లు ఆయన పేర్కొన్నారు.కరోనా సెకండ్ వేవ్ ఉధృతమవుతున్న నేపథ్యం,థర్డ్ వేవ్ అప్రమత్తం లో భాగంగా సింగరాయకొండ లో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్న%శీ% 12 గంటల వరకు మాత్రమే దుకాణాలు , ఇతర అన్ని వ్యాపార సంస్థల నిర్వహణకు అనుమతి ఉందన్నారు. లాక్ డౌన్ ఆక్షల ప్రకారం మధ్యాహ్నం12 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 6 గంటల వరకు లాక్ డౌన్ అమలులో ఉంటుందని ఆ సమయాల్లో సహేతుక కారణం లేకుండా రోడ్లపై కి విచ్చల విడిగా వాహనాలతో వస్తే వాహనాల జప్తు తోపాటు దండన ఉంటుందని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించి కరోనా ఉధ్ధృతి నివారణకు సహకరించాలని పోలీస్ సిబ్బందికి సహకరించాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మండల టాస్క్ ఫోర్స్ కమిటీ హెచ్చరించిందని ఆమేరకు పోలీస్ చర్యలు ఉంటాయన్నారు. సింగరాయకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ యు శ్రీనివాసులు పర్యవేక్షణ లో లాక్ డౌన్ అమలు కి సిబ్బంది విధులు నిర్వహిస్తారని ఎస్ఐ లంకా సంపత్ కుమార్ పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నిబంధనలు కఠినంగా అమలు అవుతాయని అందరూ సహకరించాలని ఎవరు ఉల్లంఘించ కుండా సహకరించాలని ప్రజలు,వ్యాపార వాణిజ్య వ్యాపారస్తుల నిర్వాహకులు సహకరించాలని కోరారు.

# సెంట్రల్ రోడ్డు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ క్రింద ఆంధ్రప్రదేశ్ కి కేంద్ర నిధులు మంజూరు:రోడ్డు సేఫ్టీ యన్. జి.ఓ.



గుంటూరు.జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: భారత ప్రభుత్వం మినిస్ట్రీ ఆఫ్ రోడ్డు ట్రాన్స్పోర్ట్ మరియూ హైవే వారు 2021-22 సంవత్సరానికి గాను సెంట్రల్ రోడ్డు ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ క్రింద అన్ని రాష్ట్రాల కు నిధులు మంజూరు చేశారు మన ఆంధ్రప్రదేశ్ కి 334.79 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసారు. ఈ ఫండ్స్ ద్వార రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి చేసుకోవచ్చు.ముఖ్యంగా వాహన వినియోగదారుల కు రోడ్ల అభివృద్ధి చాల ఉపయోగ కరము భారత దేశంలో విస్తృతంగా రహదారుల అభివృద్ధి జరగడం ద్వారానే దేశాభివృద్ధి గా పేర్కొనవచ్చును. ఇంత మొత్తం నిధులు మంజూరు చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి మా రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ద్వారా ప్రత్యేక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వం లో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తోంది అని ముఖ్యంగా స్టార్టప్ క్రింద అనేక మంది మహిళలు వారి వారి ప్రాంతాల్లో యమ్. యస్. యమ్. ఈ యూనిట్స్ నెలకొల్పేందుకు ఆసక్తి తో ఉన్నారు అని వారికి సంబంధించిన లైసెన్సులు మంజూరు విషయం లొ ఎటువంటి జాప్యం లేకుండా మంజూరు చేసే విధంగా ప్రతి జిల్లా కలెక్టర్ కి తగు ఆదేశాలు జారీ చేయాలని ఒక మహిళ యన్ జి ఓ ప్రతినిధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కొరటం జరుగుతున్నది అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ పేర్కొన్నారు.



# ఎంపి రఘు రామకృష్ణ రాజును అనర్హుడిగా ప్రకటించండి

**లోక్ సభ స్పీకర్ కు చీఫ్ విప్ భరత్ ఫిర్యాదు**

న్యూ ఢిల్లీ,జూన్11(ప్రజాపాలన ప్రతినిధి ):వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ టికెట్ పై నర్సాపురం నుంచి ఎంపి గా ఎన్నికై, పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ఎంపి కె. రఘు రామకృష్ణ రాజు పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు లోక్ సభలో పార్టీ చీఫ్ విప్ మార్గాని భరత్ శుక్రవారం ఫిర్యాదు చేశారు. రఘురామకృష్ణరాజు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ చేసిన వ్యాఖ్యలపై గతంలోనే ఆధారాలను తాము లోక్ సభ స్పీకర్ కు సమర్పించామని, అనేక పర్యాయాలు ఆయన అనర్హతకు సంబంధించిన ఆధారాలను పై స్పీకర్ ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ ప్రకారం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని అతిక్రమించిన రఘురామకృష్ణరాజును వెంటనే డిస్ క్వాలిఫై చేయాల్సిందిగా మరోసారి లోక్ సభ స్పీకర్ ను కలిసి విజ్ఞప్తి చేశామని భరత్ తెలిపారు.

# డిప్యూటీ తహసీల్దార్ రిబ్కారాణికీ వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**విద్యావ్యవస్థను నష్టపరిచే ఉత్తర్వులు రద్దు చేయాలి:ప్యాఫ్టో**



నందిగామజూన్11ప్రజాపాలన:ప్రాథమిక విద్యావ్య వస్థ కు నష్ట పరిచే ఉత్తర్వులను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ప్యాఫ్టో ఆధ్వర్యంలో ఉప్యాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం నందిగామలో ఉప్యాధ్యాయ సంఘాల నాయకులు తహశీల్దార్ కార్యాలయం, డిప్యూటీ వి ద్యా శాఖ కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపట్టా రు. అనంతరం నందిగామ డిప్యూటీ తహశీల్దార్ రి బ్కారాణికీ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కౌ న్సిలర్ మహేశ్వర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎ లిమెంటరీ స్కూల్ వ్యవస్థ ను ముక్కలు చేయకుండా కొనసాగించాలని కోరారు. ఎలిమెంటరి స్కూల్స్ ను పౌండేషన్ స్కూలుగా మార్పు చేయాలనే ఆలో చ నను విరమించుకోవాలని, పాఠశాల విద్యావ్యవస్థ లో కి ప్రీప్రైమరీ వ్యవస్థ ను తీసుకురావటాన్ని స్వాగతి స్తున్నామని ,కాని 34 వేల ఎలిమెంటరీ స్కూళ్ళను ఫౌండేషన్ స్కూల్స్ గా మార్పు చేసి 3,4,5 తరగతు లను ఉన్నత పాఠశాలలో విలీనం చేయడం వల్ల ప్రై మరీ తరగతుల విద్యార్థులు 3 నుండి 5 కిలోమీటర్ల దూరం వెళ్ళవలసిన పరిస్థితి వుంటుందని , డ్రాపౌట్స్ శాతం పెరుగుతుందని , ఈ చర్యలు విద్యాహక్కు చ ట్టానికి వ్యతిరేకమని అన్నారు. ప్రాథమిక విద్యయ వ్యవస్థ లో లోపాలను సరిదిద్ది పంచాయతీకి ఒక పా ఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు ఒక ప్రధాన ఉ పాధ్యాయుడు నియమించి ఎలిమెంటరీ వ్యవస్థనే బలోపేతం చేయాలని కోరారు ప్రతి మండలంలో లో వసతులు ఉన్నా 500 మంది విద్యార్థులు ఉన్న ఉ న్నత పాఠశాలలో 1112 తరగతులు ప్రారంభిం చాల ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు నందిగామ మండల ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు కే వంశీకృష్ణ యుటిఎఫ్ చందర్లపాడు మండల అధ్యక్షులు టి గం గరాజు, వెంకటాద్రి , ఎస్ టి యు నందిగామ మండల నాయకులు చింత నరసింహారావు, యుటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ పి ఎస్ హరినాధ్ రెడ్డి,బి.రమణయ్య , హెచ్ ఎం అసోసియేషన్ అధ్యక్షుడు జి పాల్ కెనడి తదిత రులు పాల్గొన్నారు.




ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 12, జూన్ 2021

# పోలవరం భవిష్యత్తు ప్రశ్నార్ధకమేనా ?

సరిగ్గా వారం క్రితం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుపై సమీక్ష చేశారు. రూ. 1600 వందల కోట్ల పెండింగ్ లో బిల్లులు వున్నాయని వాటి కోసం కృషి చేయాలని అధికారులను ఆదేశించినట్లు వార్తలు వచ్చాయి. పైగా పోలవరం నుండి రూ. 900 కోట్లతో మరొక ఎత్తిపోతల పథకానికి జీవో జారీ చేశారు. ఇంత మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం భరించగలుగుతుందా? 2020-21 ఆర్థిక సంవత్సరంలో సాగునీటి రంగానికి రూ. 11, 805 కోట్లు కేటాయించి సంవత్సరాంతంలో కనీసం రూ. 4 వేల కోట్లు వ్యయం చేయలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంత ఆర్థిక భారం భరించగలుగుతుందా? కేంద్ర ప్రభుత్వాన్ని ఏమేరకు నిలదీస్తుంది ?

పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి 2013-14 అంచనాల మేరకే కేంద్ర ప్రభుత్వం బిల్లులు రీయింబర్స్‌మెంట్ చేస్తుందని, అంతకు మించిన బిల్లులు చెల్లించేది లేదని రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను తిరస్కరించినట్లు వెలువడిన వార్తలు పోలవరం ప్రాజెక్టు భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ఫలితంగా ప్రాజెక్టు నిర్మాణంపై నీలి నీడలు కమ్ముకొంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలు వేరుగా వుండటం దీనికి తోడు ఆర్థిక పరిస్థితి గడ్డుగా వుండటం అన్నీ కలగలసి ఈ దుస్థితి ఏర్పడింది. ఇంత కాలం ముసుగులో గుద్దులాటగా వున్న వ్యవహారం ఈ పరిణామంతో బజారుకెక్కింది. ఈ దశలో రాష్ట్ర ప్రభుత్వం గత తెలుగుదేశం ప్రభుత్వంపై నెపం నెట్టి సరిపెడితే అంతకన్నా ద్రోహం మరొకటి వుండదు. అదే విధంగా ప్రధాన ప్రతిపక్షం కూడా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అసమర్థత కింద ఎండగట్టేందుకే పరిమితమైతే అంతకన్నా విద్రోహం కూడా మరొకటి వుండదు. పక్కనే వున్న తమిళనాడు రాష్ట్రంలో ఏం జరుగుతోందో రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు ఆలోచించాలి. జల్లికట్టు అంశంలో రాజకీయాలు పక్కనబెట్టి పోరాడారు. పోలవరం కూడా ఆంధ్రప్రదేశ్ అంతటికి చెందిన రాజకీయాలకు అతీతమైన అంశం. రాష్ట్ర విభజన చట్టం మేరకు హక్కుగా లభించింది కూడా. కాబట్టి రాష్ట్రం లోని రాజకీయ పార్టీలన్నీ కేంద్ర ప్రభుత్వ దుర్మార్గానికి వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడితేనే ఫలితం వుంటుంది.

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రధాన మంత్రికి లేఖలు రాయడం వలన ప్రయోజనం లేదు. తను నేరుగా వెళ్లి తాడో పేడో తేల్చుకోవాలి. అదే ఇప్పుడు ప్రశ్నార్థకమైనది. అదే సమయంలో ముఖ్యమంత్రి రాష్ట్రంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి. అవసరమైతే ప్రధాని వద్దకు రాష్ట్రం నుండి అఖిల పక్షాన్ని తీసుకుపోవాలి. రాష్ట్రంలో సమైక్య పోరాటం లేకుంటే కేంద్రం మెడలు వంచడం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి తరం కాదు. రాష్ట్రంలో అధికార ప్రధాన ప్రతిపక్షాల మధ్య వున్న అగాధం ఆధారం చేసుకొని ప్రత్యేక హోదా ఎగ్గొట్టినట్లే ఆంధ్రుల జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం పంగనామాలు పెడుతోంది.

వాస్తవంలో ప్రత్యేక హోదా లాగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం హామీ కాదు. చట్టబద్ధంగా లభించిన హక్కు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం భిన్నంగా వ్యవహరిస్తే రాష్ట్ర విభజన చట్టం నిస్సిగ్గుగా ఉల్లంఘించినట్లే. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 90(1) మేరకు పోలవరం జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించబడింది. సెక్షన్ 90(4) మేరకు ప్రాజెక్టును కేంద్రం తన నిధులతో నిర్మించాలి. అవసరమైన అనుమతులు కేంద్రమే తీసుకు రావాలి. పర్యావరణం, ఫారెస్టు రీహాబిటేషన్, రీసెటిల్మెంట్ అన్నీ కేంద్రం నిర్వర్తించాలి. విభజన చట్టంలో పోలవరం ప్రాజెక్టు గురించి ఎలాంటి అస్పష్టత లేదు. కాని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 2017లో కేంద్ర మంత్రి వర్గం ఆమోదించినట్లు చెబుతున్న తీర్మానం చూపెట్టి 2013-14 నాటి షెడ్యూల్ రేట్ల ప్రకారమే బిల్లులు చెల్లించుతామని చెప్పడమంటే పార్లమెంటు ఆమోదించిన విభజన చట్టాన్ని అతిక్రమించడమే అవుతుంది. ఒకవేళ ఈ అంశం కోర్టు మెట్లెక్కినా న్యాయం ఆంధ్రప్రదేశ్ వైపు వుంటుంది.

ఈ అంశంలో కేంద్రం ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. 2019 లో టిడిపి హయాంలోనే కేంద్ర జలశక్తి శాఖకు చెందిన సాంకేతిక సలహా మండలి ప్రాజెక్టు నిర్మాణ వ్యయం 2017-18 అంచనాల మేరకు రూ.55,548.87 కోట్లుగా ఆమోదించింది. తదుపరి ఎన్నికలు రావడం-రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ప్రాజెక్టు నిర్మాణం కొన్నాళ్లు ఆగడం వలన ఈ ఫైల్ కాగితాలకే పరిమితం అయింది. తిరిగి 2020లో కేంద్ర జలశక్తి శాఖకు చెందిన రివైజ్డ్ కాస్ట్ అంచనాల కమిటీ 2017-18 షెడ్యూల్ రేట్ల ప్రకారం రూ. 47,725.24 కోట్లుగా అంచనాలు నవరించి ఆమోదించి...మరోవైపు అంత వరకు గోప్యంగా పెట్టిన కేంద్ర మంత్రి వర్గ తీర్మానాన్ని బయట పెట్టింది. 2013-14 షెడ్యూల్ రేట్ల ప్రకారం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 29,027.95 గా నిర్ధారించింది. పైగా ఇందులో తాగునీటి వ్యయం రూ. 4068.43 కోట్లు, విద్యుత్ బ్లాక్ నిర్మాణ వ్యయం రూ. 4560. 91 కోట్లు పోగా సాగునీటి వ్యయం రూ.20,398.81 కోట్లకు మిగిల్చింది.

ఇందులోనూ మరో కిరికిరి లేకపోలేదు. 2017-18 షెడ్యూల్ రేట్ల ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం వ్యయం రూ. 47,725.24 కోట్లు ఆమోదించిన రివైజ్డ్ కాస్ట్ అంచనాల కమిటీ ఇందులో సాగునీటి వ్యయం రూ. 35,950.16 కోట్లుగా మాత్రమే నిర్ధారించింది. తాగునీటి వ్యయం రూ. 7214.16 కోట్లు, విద్యుత్ బ్లాక్ నిర్మాణ వ్యయం రూ. 4569.91 కోట్లు వెరసి రూ. 11,784.07 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కేంద్రం మంజూరు చేయదని చెప్పింది. ఒకవేళ 2013-14 షెడ్యూల్ రేట్ల ప్రకారమే చెల్లింపులు చేసేట్లయితే అంచనాల కమిటీ 2017-18 షెడ్యూల్ రేట్లు ఎందుకు ఖరారు చేసింది? అంచనాల కమిటీ ఆమోదించిన రెండు షెడ్యూల్ రేట్ల మధ్య సాగునీటి వ్యయంలో రూ. 15, 551.35 కోట్లు తేడా వుంది. ఈ మొత్తాన్ని రాష్ట్రం భరించాలని కేంద్రం చెబుతోంది. పైగా రోజు రోజుకు నిర్వాసితులకు చెందిన నష్టపరిహారం, పునరావాసం ఆంజనేయుని వాలంగా పెరుగుతోంది. ఒక అంచనా మేరకు లక్ష మందిని తరలించవలసి వుంది.

రాష్ట్ర విభజన చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి వున్నా మధ్యలో ఇన్ని పేచీలకు దిగుతోందంటే ఎ.పి లో బిజెపి కి రాజకీయ ప్రయోజనం లేకపోవడమే. ఇది పచ్చిగా విభజన చట్టాన్ని అతిక్రమించడమే. విభజన చట్టం మేరకు పోలవరం ప్రాజెక్టు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించాలి. ఒకవేళ కేంద్ర మంత్రి వర్గం తీర్మానం అంటూ ఒకటి 2017లో ఆమోదించి వుంటే 2019లో సాంకేతిక సలహా మండలి సమావేశమైనపుడు ఎందుకు వెలుగు చూడలేదు? అంతేకాదు. ఒకవేళ కేంద్ర ప్రభుత్వం 2013-14 నాటి షెడ్యూల్ రేట్లకే కట్టుబడితే పోలవరం ప్రాజెక్టు ఆంధ్రులు మరచి పోవలసినదే. కొసమెరుపు ఏమంటే సరిగ్గా వారం క్రితం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టుపై సమీక్ష చేశారు. రూ. 1600 వందల కోట్ల పెండింగ్ లో బిల్లులు వున్నాయని వాటి కోసం కృషి చేయాలని అధికారులను ఆదేశించినట్లు వార్తలు వచ్చాయి. పైగా పోలవరం నుండి రూ. 900 కోట్లతో మరొక ఎత్తిపోతల పథకానికి జీవో జారీ చేశారు. ఇంత మొత్తాలను రాష్ట్ర ప్రభుత్వం భరించగలుగుతుందా? 2020-21 ఆర్థిక సంవత్సరంలో సాగునీటి రంగానికి రూ. 11, 805 కోట్లు కేటాయించి సంవత్సరాంతంలో కనీసం రూ. నాలుగు వేల కోట్లు వ్యయం చేయలేదు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంత ఆర్థిక భారం భరించగలుగుతుందా? కేంద్ర ప్రభుత్వాన్ని ఏమేరకు నిలదీస్తుంది? ఇవన్నీ శేష ప్రశ్నలే. ముఖ్యమంత్రి సమీక్ష జరిగిన వెంటనే పిడుగులాంటి ఈ వార్త వెలువడింది. రాష్ట్ర జల వనరుల శాఖకు కేంద్రంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొన్నట్లు భావించాలి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి హస్తిన పర్యటన పెట్టుకోవడం, తుదకు రద్దు కావడం జరిగినా మున్ముందు ముఖ్యమంత్రి కేంద్రం మెడలు ఏ మేరకు వంచుతారో దాన్ని బట్టి పోలవరం భవిష్యత్తే కాదు, వైసిపి వరవతి కూడా ఆధారపడి వుండబోతోంది.

వాస్తవంలో కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ యెడల ఎప్పుడూ కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది. ప్రత్యేక హోదా చట్టం లేదని ఎగ్గొట్టింది. వాస్తవంలో ప్రత్యేక హోదా ఏ రాష్ట్రానికి చట్టం ద్వారా అమలు జరగ లేదు. రాష్ట్రంలో వెనుకబడిన ఏడు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ మూడు సంవత్సరాలు నామ మాత్రంగా అమలు చేసి ఎగ్గొట్టింది. ప్రత్యేక హోదా బదులు అమలు జరిపిన ప్రత్యేక ప్యాకేజీకి గ్రహణం పట్టించింది. తాజాగా పోలవరం ప్రాజెక్టు తీరని అపకారానికీ తలపడుతోంది. రాష్ట్రంలో అధికార ప్రధాన ప్రతి పక్షాలు రెండూ ఒకరినొకరు బదనాం చేసుకోవడంలో వుండిపోవడం, సమైక్యంగా ఎదిరించే వేదిక లేక పోవడం కూడా కేంద్ర ఈ దుశ్చర్యకు తలపడేందుకు ఆస్కారం ఏర్పడుతోంది.

# బలౌతున్న బాల్యం

కరోనా వైరస్ ప్రపంచాన్ని గడ గడ లాడిస్తుంది. ఈ మహమ్మారి ప్రత్యక్షంగా పిల్లలపై అంతగా ప్రభావం చూపనప్పటికీ,పరోక్షంగా వారిపై తీవ్ర ప్రభావం చూపుతుంది. 2019 డిసెంబర్ చివర్లో చైనాలో కరోనా తొలి కేసు వెలుగు చూసిన దగ్గరనుంచి ఇప్పటి వరకు ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాల్లో పాఠశాలలు మూసివేసే ఉన్నాయి. ధనిక,ఎగువ మధ్యతరగతి కుటుంబాలకి చెందిన పిల్లలకి ఆన్ లైన్ తరగతులతో కొంతవరకు విద్యాబోధన జరుగుతుంది. దిగువ మరియు పేద విద్యార్థులు కరోనాతో బోధనా సౌకర్యాలు సక్రమంగా లభించడం లేదు. ఫలితంగా వీరిలో చాలామంది చదువుకు దూరమై,వివిధ రకాల పనులకు వెళుతున్నారు. ఆడపిల్లలకి బాల్యంలోనే వివాహాలు జరుగుతున్నాయి. పిల్లల్లో కూడా మానసిక సమస్యలు పెరుగుతున్నాయి. ప్రతి సంవత్సరం జూన్ 12 న ప్రపంచ బాలకార్మిక వ్యతిరేక దినోత్సవం జరుపుకుంటాం. ఇప్పటికీ ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న సమస్యల్లో బాల కార్మిక వ్యవస్థ ఒకటి. 21వ శతాబ్దంలోనూ ఈ సమస్య ఇంకా అంతం కావడం లేదు. ఎందరో బాలల భవిష్యత్‌ను చిదిమేస్తున్న కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు అంతర్జాతీయ సమాజం కృషి చేస్తూనే ఉంది. అయినప్పటికీ పూర్తిస్థాయిలో ఫలితాలు సాధించడం లేదు. కార్మికులుగా పనిచేసే 5 నుంచి 14 ఏళ్లలోపు పిల్లల్ని బాలకార్మికులుగా పరిగణిస్తారు. కొన్నిదేశాల్లో 17 ఏళ్లలోపు బాలల్ని కూడా కార్మికులుగానే భావిస్తారు. గత ఏడాది వరకు ప్రపంచవ్యాప్తంగా దాదాపు 21 కోట్ల మంది బాల కార్మికులుగా కొనసాగుతున్నారని ఐక్యరాజ్య సమితి అంచనా. ఇప్పుడు ఈ సంఖ్య మరింత పెరిగింది. పిల్లలు ఎవరైనా బాలకార్మికులుగా ఉన్నారంటే వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగినట్లే. పరిశ్రమలు, వ్యవసాయం, తయారీ, మైనింగ్, నిర్మాణ రంగం, సేవలు సహా అనేక రంగాల్లో బాలలు కార్మికులుగా పనిచేస్తున్నారు. మరికొంతమంది భిక్షాటన చేస్తున్నారు. పిల్లల తల్లిదండ్రుల పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యతల కారణంగానే బాలకార్మికులు పెరిగిపోతున్నారు. కనీస అవసరాలకు సరిపడా ఆదాయం దొరకని అనేక కుటుంబాలు తమ పిల్లల్ని పనుల్లో చేర్పిస్తున్నాయి. ప్రపంచంలో పావుశాతం జనాభా కఠిక దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నారు. ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాల్లో పేదరికం కారణంగా పిల్లలు కార్మికులుగా మారాల్సి వస్తోంది. కొన్ని దేశాల్లో పిల్లలు విద్యనభ్యసించేందుకు అనువైన వసతులు లేకపోవడం కూడా ఒక కారణం. ప్రభుత్వాలు ఉచిత విద్య అందించకపోవడం, ప్రైవేటు విద్య ఖరీదు కావడంతో బాలలు చదువుకు దూరమై కార్మికులుగా పని చేస్తున్నారు. వెట్టిచాకిరి, సామాజిక అంశాలు సైతం ఇందుకు కారణమవుతున్నాయి. ఇక కొందరు పిల్లలు వంశపారంపర్యంగా వస్తున్న పనుల్లోనే కొనసాగుతున్నారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు భారత ప్రభుత్వం కఠినమైన చట్టాలు రూపొందించింది. 1986 జువనైల్ జస్టిస్ చట్టం (జేజే యాక్ట్) ప్రకారం బాలకార్మికులతో పనిచేయించే వారిని తక్షణం అరెస్ట్ చేయవచ్చు. నేరం రుజువైతే ఐదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమానా విధించే అవకాశం ఉంది. అన్ని పోలీస్ స్టేషన్‌ల్లో ఫిర్యాదు చేసేందుకు బాలల హక్కుల పరిరక్షణ కేంద్రాలను సైతం ఏర్పాటు చేశారు. ఎవరైనా పిల్లలతో పనిచేయిస్తున్నట్టు కనిపిస్తే నేరుగా ఫిర్యాదు చేసే అవకాశం ఉంది. ఇప్పుడు కరోనాతో తల్లి తండ్రులని కోల్పోయిన పిల్లలకి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పది లక్షల వరకు సహాయం చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నాయి. కరోనాతోనే గాకుండా ఇతర కారణాల వల్ల ఎవరైనా పిల్లలు తమ తల్లిదండ్రులని కోల్పోతే అటువంటి వారికి కూడా ఏదో ఒక రూపంలో సహాయం చేయాలి. పిల్లలకి కూడా కరోనా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టాలి. దత్తత విషయంలో కూడా సుప్రీంకోర్టు ఉత్తర్వులని పాటించేలా చూడాలి. తద్వారా భావి తరాలను కాపాడిన వారమౌతాము.

**యమ్.రామ్ ప్రదీప్**
**తిరువూరు,9492712836**

## బాలలు బడిలో ఉండేలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా గుర్తించాలిలి

**నేడు బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా**

బాలలను బడిలో చేర్పించకుంటే దేశం అంధకారానికి గురయ్యే ప్రమాదం ఉందనినిపుణులు తెలియజేస్తున్నారని ఎవరైనా బాల కార్మికులను గుర్తిస్తే వెంటనే 1098 చైల్డ్ లైన్ కేంద్రానికి సమాచారం అందించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. బాలలలో ముఖ్యంగా అణచివేతలకు గురౌతున్నవారికి సామాజిక భద్రతలు కల్పించేందుకు కేంద్ర రాష్ట ప్రభుత్వాలు అన్ని విధాల చర్యలు తీసుకుంటున్నాయి. అందుకు పూర్తిస్థాయిలో సహాకారం అందించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉన్నది. బాల కార్మికుల దుస్థితిని వెలుగులోకి తెచ్చి , పిల్లలను బడి లో చేర్పించె ప్రయత్నమే జూన్ 12 న పాటించే ఈ అంతర్జాతీయ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం ముఖ్య ఉద్దేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ప్రపంచంలోనే 14 ఏళ్ళలోపు వయసు వున్న బాలకార్మికులు అత్యధిక సంఖ్యలో మన దేశంలో వుంటున్నప్పటికీ ఈ బాల కార్మిక సమస్య భారత దేశానికే పరిమితంకాదు. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో బాలలచే బలవంతంగా పనులు చేయిస్తున్నారు. 14 ఏళ్ళలోపు బాలలచే రోజుకు ఎక్కువ గంటలపాటు పనిచేయిస్తున్నారు. వారు పోషకాహారం లేక అనారోగ్యానికి గురిఅగుచున్నట్టు కొన్ని సర్వేల ద్వారా తెలుస్తుంది. బాల కార్మికులుగా వున్నారంటే బాలలకు వారి ప్రాథమిక హక్కు అయిన విద్యా హక్కును దూరం చేయ్యడమే. విద్య లేదంటే ఇది నైపుణ్యంలేని స్థాయిలో దారిద్ర్యానికి దారితీస్తుంది. గత కొన్నేళ్ళుగా కేంద్ర ప్రభుత్వం దోపిడీకి గురౌతున్న బాలలఅవసరాలను,హక్కులను పరిష్కరించేందుకు తన వంతు కృషిని ముమ్మరం చేసింది. అయినా కొన్ని ప్రాంతాల లో సమస్య తీవ్రత అలాగే వుంది. బలమైన చర్యలను తీసుకోవాలంటే ప్రజల సహకారం పూర్తి స్థాయి లో అవసరమని నిపుణులు తెలియజేస్తున్నారు. సంక్షోభంలో వున్న కుటుంబాలకు, బాలలకు దోహద పడేందుకు బాలలందరికీ విద్యావకాశాలను పెంపొందించాలి. అందుకే దేశం లోని స్వచ్ఛంద సేవాసంస్థలు, ప్రజా సంఘాలు ప్రతి ఒక్కరు ఈ సమస్యపై పోరాడేందుకు ముందుకు రావాలనేదే నేటి బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దిన్సోత్సవ ముఖ్య ఉద్యేశమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. వివిధ ప్రాంతాలలో పనిలో ఉన్న చిన్నారుల వివరాలను సంబంధింత అధికారులకు సమాచారం అందిస్తే వారికి మంచి భవిష్యత్తును అందించిన వారం అవుతాం. అందరూ సహకరిస్తే బాల కార్మికులు అనే వారు ఉండరు. బాలలు పనిచేస్తే ప్రతి ఒక్కరూ వెంటనే స్పందిస్తే ఎవరూ కూడా చిన్నారులను పనిలో పెట్టుకునేందుకు వీలు ఉండదు. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు అందరూ సామాజికంగా తమ వంతు కృషి చెయ్యాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. తమ పిల్లలు కాకపోయినప్పటికీ పనిలో ఉన్న బాలలకు మంచి భవిష్యత్‌ను అందించేందుకు ప్రతి పౌరుడు స్పందించాలి. వివిధ ప్రాంతాలలో పనిలో ఉన్న చిన్నారుల వివరాలు ప్రభుత్వ ఉచిత కాల్ కుఫోన్ చేయ్యాలి 1098 .. ఒక్క ఫోన్‌తో ఎంతో మంది బాలలకు బంగారు భవిష్యత్తు ఇవ్వవచ్చని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పించి మంచి భవిష్యత్తును అందించేందుకు అందరూ సహకరించాల్సిన అవసరం ఎంతైన ఉన్నదని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు

.

**పి. మహమ్మద్ రఫి**
**సామాజిక కార్యకర్త డోన్**

# 'వాత' వైద్యం వదిలేశారేం!

ఈప్రాణాంతక కరోనా ప్రళయ కాలంలో ప్రస్తుతం వైద్య విధానాల్లో ఏది ఉత్తమం, ఏది సర్వోత్తమం, ఏది మనది, ఏది పరాయిది అన్న వాదోపవాదాలూ, సమర భేరులూ విజృంభించాయి గనుక అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ నేనూ నా వంతు జ్ఞానగర్జన చేస్తాను. నా చిన్నప్పుడు ఎవరికి ఏ అనారోగ్యం వచ్చినా మా ఊళ్ళో ఓ తాతగారు – 'భూత వైద్యం దెబ్బకి దెయ్యమూ, వాత వైద్యం దెబ్బకి రోగమూ 'అబ్బా' అనాల్సిందే!' అనేవారు. ఆయన వాత వైద్య విద్వాన్! కర్రు కాల్చి పిర్రల మీద వాత పెట్టారంటే మూలశంక 'మొర్రో'మంటూ దౌడు తీసేదనేవారు. ఆయన వాతల మీద మా ఊళ్ళోనే కాదు, చుట్టుపక్కల గ్రామాల్లోని వారికీ గురి ఉండేదట. వంశానుగతంగా వాత వైద్యంలో ప్రావీణ్యం గడించినట్టు చెప్పేవారు. మరెందుకో ఆయన సంతానం ఇంగ్లీష్ వైద్యంలో పెద్ద డిగ్రీలు సాధించి, పాశ్చాత్య దేశాలు పట్టిపోయారే తప్ప ఆ వంశానుగత దివ్య విద్యను అంది పుచ్చుకుని ఈ గడ్డ సేవలో తరించలేదు. ఆ తాతగారు ఆ విద్యను తన వారసులకు గానీ, ఇతరులకు గానీ బోధించకుండానే– విషజ్వరం సోకి, రాయవెల్లూరు ఆస్పత్రికి తీసుకు వెళుతుండగా దారిలోనే తుది ఊపిరి విడిచారు. ఇంతకీ నా జ్ఞాన గర్జన ఏమిటంటే– మహత్తరమైన వాత వైద్యంలో కూడా కరోనాకి చికిత్స నిశ్చయంగా ఉండే ఉంటుంది. మా ఊరి తాతగారు ఆ వాత వైద్య విద్యను ఇంకొకరికి నేర్పకుండానే మృత్యువాత పడినా, అలాంటి పురాతన ప్రాణ రక్షక విద్యా పారంగతులు ఏ బ్రహ్మపురిలోనో, ఏ శివనగరిలోనో ఇప్పటికీ ఉండే ఉంటారు. అలాంటి వారిని గుర్తించేందుకు ప్రభుత్వాలు యుద్ధ ప్రాతిపదికన అన్వేషణ చేపట్టాలి. ఈ కృషిలో సీబీసీఐడీ, సీబీఐ, రా, ఎన్ఐఏ వంటి సంస్థల సేవలనూ వాడుకోవచ్చు. వారిని గుర్తించాకా వారికి మేలురకం ఉక్కు కర్రులు పుష్కలంగా, ఉచితంగా సరఫరా చెయ్యాలి. వాటిని కాల్చేందుకు అవసరమైన కట్టెల ఖర్చును ప్రభుత్వమే భరించాలి. కొవిడ్ నిబంధనలు అంగుళం బెసక్కుండా అమలు చేస్తూ వాత వైద్యాన్ని అశేష కరోనా వ్యాధి పీడితులకు అన్ని జిల్లాల్లోనూ అందుబాటులోకి తేవాలి. అందుకోసం ప్రత్యేకాధికారులను నియమించాలి. ఒక్క మాటలో చెప్పాలంటే వాత వైద్య యజ్ఞ నిర్వహణకు పూనకం లెవెల్లో పూనుకోవాలి. ప్రజలు వాత వైద్యాన్ని నమ్ముతారా, కోరుతారా అన్న కుశంకలకు ఆస్కారమే లేదు. వరదలో కొట్టుకుపోయేవారికి నురుగు బుడగలు కూడా ఓడల్లా కనిపిస్తాయి. అలాంటప్పుడు ఈ ప్రాణాపాయ వేళ మహత్తర వాత వైద్యాన్ని వారు నమ్మకపోవడం అన్న ప్రసక్తే లేదు. వారికి ఈ వైద్యం గురించి కర్రంత కాదు, సూది మొనంత కూడా తెలియదు కదా అంటారా? దాందేముంది– సా'మాజిక్' మాధ్యమాల ద్వారా తెల్లారేసరికల్లా వాత వైద్య అభిమాన సేనల్ని సందుసందునా తయారు చేసి, కవాతు చేయించొచ్చు. కరోనా వైరస్ కర్ణభేరి బద్దలయ్యేలా 'వాత వైద్యానికీ జై!' అంటూ నినాదాలు చేయించొచ్చు.

# ఒంగోలు మాతా శిశు వైద్యశాల లో కదలని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ రధం




ఒంగోలు,జూన్11(ప్రజాపాలన ప్రతినిధి ):ప్రభుత్వ వైద్యశాలలోనే ప్రసవం క్షేమకరమని ప్రభుత్వం చెబుతుంది. ఇంటి వద్ద పురుడు ప్రమాదాలకు నెలవని హితవు చెబుతోంది.ఇందు కోసం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఎంతో అద్భుతమైన "తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ పథకం" రూపకల్పన చేసింది. గర్భిణి స్త్రీలు ప్రభుత్వ వైద్యశాలకు రావాలంటే సుదూర ప్రాంతాల వారికి చాలా కష్టతరమైన విషయమని, అందుకే వారు ఇళ్ల వద్ద కాన్పులు చేయించుకొంటూ కొందరు ఆపదలపాలౌతున్నారని , మరికొందరు ఉమ్మనీరు లేకపోవడం, బిడ్డ అడ్డం తిరిగి ఉండటం, రక్తలేమి వలన అనేకానేక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో, ఇంకొందరు కాన్పు అనంతర సెప్టిక్, ధనుర్వాతముల వలన, పుట్టిన బిడ్డకు పుట్టుకతో వచ్చే హృదయం, మానసిక ఇబ్బందులను గమనించలేని ఆయమ్మలు, తదితర సమస్యలతో ఎందరో కాన్పు అయిన వెంటనే మరణించడం, పుట్టిన బిడ్డను కోల్పోవడం లాంటి వాటిని గమనించి "సురక్షిత కాన్పులు – ఆరోగ్యకరమై తల్లిబిడ్డలు" లక్ష్యంతో గత ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్" పథకమే గర్భిణి స్త్రీ ల పాలిట వరం. గర్భిణి స్త్రీ 102 కి ఫోన్ చేస్తే వెంటనే ఆమెగల ప్రదేశానికి చేరుకొని ఆమెను ప్రభుత్వాసుపత్రికి చేర్చే రథం, సిబ్బందిని పటిష్టముగా రూపొందించారు. ఒక్కో ప్రభుత్వాసుపత్రి పరిధిలో ఒకటి లేదా రెండు జివియున్ అనుసంధానమై ఉండు "తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్'' వాహనాలను కేటాయించారు. రోజులు గడుస్తున్నాయి, ప్రభుత్వాలు మారాయి. కొత్త కొత్త సంక్షేమ పథకాలు జాలువారుచున్నాయి. పాత పథకాలపై పట్టు సడలిస్తున్నారు. అనే దానికి ఉదాహరణలు ఎన్నోవున్నాయి. ఒంగోలు మాతాశిశు వైద్యశాలకు తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలు రెండున్నాయి. వాటి వలన మారు మూల ప్రాంతాలు, గ్రామాల నుండి ఎందరో తల్లులు ప్రభుత్వాసుపత్రికి వచ్చి వైద్యుల పర్యవేక్షణలో పండంటి బిడ్డకు జన్మనిచ్చి క్షేమంగా మరల అదే తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ ఎక్కి తమ ఇల్లు చేరారు. ప్రభుత్వం ఆశించిన లక్ష్యం ''సురక్షిత కాన్పులు – ఆరోగ్యకరమైన తల్లి బిడ్డలు'' నెరవేరింది.ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే,ఒంగోలు ప్రభుత్వ మాతాశిశు వైద్యశాలకు కేటాయించిన రెండు తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలలో ఒకటి గత ఆరు నెలలుగా చిన్న మరమ్మత్తులతో మూలపడిపోయింది. ప్రభుత్వాసుపత్రి ఆవరణలో పక్కన పెట్టారు. ఈ ఆరు నెలల కాలంలో రోజూ దానిని చూస్తూనే ఆసుపత్రి అధికార వర్గాలు లోపలికి బయటకు వెళుతుంటారు. ఐనా ఏ ఒక్క అధికారి దాని గురించి ఆలోచించరు. దాని బాగోగులు పట్టించుకోరు. రానురాను అది మొత్తంగా శిథిలమయ్యే స్థితికి చేరుకుంది.ఆ వాహనం సిబ్బందికి ఆర్థిక ఇబ్బందులు కలుగకుండా ఏ ఆటంకం కలిగించకుండా జీతం ప్రతి నెలా అందిస్తున్నట్లుగానే ఆ వాహనం ఆరోగ్య స్థితిని మెరుగుపరచే చర్యలు గైకొనడంలేదు. ఉన్న మరొక వాహనంపై భారం అధికమై అవసరానికి అందుబాటులో లేకుండా పోతుందనే భావన కొందరు వైద్యశాల సిబ్బంది సైతం వ్యాఖ్యానించారు. వాహనానికి మరమత్తు చేయించాలని ప్రజలు, పలువురు అధికారులు కోరుకుంటున్నారు. మరియు నూతనంగా వచ్చిన జిల్లా కలెక్టర్ ఈ విషయంలో తగు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

# రాష్ట్రంలోనే మోడల్ వైఎస్సార్ జగనన్న కాలనీ

**– 181 ఎకరాల్లో 7 వేల మంది పేదలకు ఇళ్ళపట్టాలు**

**– 77 ఎకరాల్లో నిర్మాణ దశలో 8,912 టిడ్కో ఇళ్ళు**

**– మట్టి ఫిల్లింగ్ పనులు పూర్తిచేయించిన మంత్రి కొడాలి నాని**



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి జూన్ 11: గుడివాడ పట్టణంలోని పేదప్రజల కోసం రూరల్ మండలం మల్లాయిపాలెం పరిధిలోని లేఅవుట్ లో రాష్ట్రంలోనే మోడల్ వైఎస్సార్ జగనన్న కాలనీని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) నిర్మిస్తున్నారు. గుడివాడ శాసనసభ్యుడిగా 2004 వ సంవత్సరంలో తొలిసారి ఎన్నికైనపుడు 10 వేల మంది పేదలకు ఇళ్ళపట్టాలివ్వాలనే కలను నేడు మంత్రిగా కొడాలి నాని సాకారం చేసుకుంటున్నారు. మల్లాయిపాలెం లేఅవుట్లో మంత్రి కొడాలి నాని స్వయంగా టిప్పర్ ద్వారా మట్టి ఫిల్లింగ్ పనులను నిర్వహించడంతో పాటు లేఅవుట్ అభివృద్ధి పనులను దగ్గరుండి మరీ పర్యవేక్షిస్తున్నారు. జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత గుడివాడ పట్టణంలోని పేదప్రజల కోసం రెండు విడతలుగా 181 ఎకరాల భూములను కొనుగోలు చేశారు. ఈ భూముల్లో 7 వేల మంది పేదప్రజలకు ఇళ్ళపట్టాలను కేటాయించారు. ఈ భూములకు సమీపంలో ఉన్న 77 ఎకరాలను 2008 వ సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో సేకరించారు. ఇక్కడ చేపట్టిన 8,912 టిడ్కో గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటిలో దాదాపు 4 వేల గృహాలను వచ్చే డిసెంబర్ నాటికి పూర్తిచేసి లబ్ధిదారులకు అప్పగించనున్నారు. 7 వేల ఇళ్ళటాలను కేటాయించిన 181 ఎకరాల్లో లేఅవుట్ ను అన్ని వసతులతో అభివృద్ధి చేయనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి, సీఎం జగన్మోహనరెడ్డిల సహకారం వల్ల 258 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న వైఎస్సార్ జగనన్న కాలనీలో గుడివాడ పట్టణంలోని 16 వేల మంది పేదలకు ఇళ్ళపట్టాలను కేటాయించడంతో పాటు ఇళ్ళు నిర్మించడం జరుగుతుందన్నారు. మల్లాయిపాలెం లేఅవుట్లో మట్టి ఫిల్లింగ్ పనులను పూర్తిచేశామని తెలిపారు. రాష్ట్రంలో 17 వేల 005 వైఎస్సార్ జగనన్న కాలనీలు (ఊళ్ళు) రానున్నాయని చెప్పారు. ఈ కాలనీల్లో మౌలిక వసతుల కోసం ప్రభుత్వం రూ. 32 వేల 909 కోట్లను ఖర్చు చేస్తోందన్నారు. అక్క చెల్లెమ్మల పేరు మీద ఇళ్ళపట్టాలను ప్రభుత్వం పంపిణీ చేసిందని తెలిపారు. ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం, మౌలిక వసతుల ఖర్చుతో కలిపి ఒక్కొక్కరికీ ప్రాంతాన్ని బట్టి రూ. 5 లక్షల నుండి రూ.10 లక్షల వరకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. కాగా జగనన్న కాలనీలకు ఉచితంగా ఇసుకను ప్రభుత్వం అందించనుందని తెలిపారు. ఇందు కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా కూపన్లను సిద్ధం చేయడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఇసుక కొరత లేకుండా అన్ని రీచ్ ల నుండి ఇసుక తవ్వకాలు, స్టాక్ పాయింట్ ఏర్పాటును ఎప్పటికపుడు పర్యవేక్షించాలని మైనింగ్ అధికారులను ఆదేశించామని మంత్రి కొడాలి నాని చెప్పారు.

# అద్వాన్న రోడ్లకు 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరు



కారంపూడి,జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: మేజర్ గ్రామపంచాయతీ మొట్టమొదటి సర్వసభ్య సమావేశం కారంపూడిబి2 సచివాలయం నందు గ్రామసర్పంచ్ రామావత్. ప్రమీలభాయి, తేజానాయక్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. పంచాయతీ కార్యదర్శి బొగ్గావరపు .కాశీవిశ్వనాథం ఎజెండా లోని అంశాలను చదివి సభ్యుల ఆమోదం కొరకు సభ ముందు ఉంచారు. గత కొన్ని సంవత్సరాలుగా అద్వాన్న స్థితిలో ఉన్న కారంపూడి 1వ వార్డు నందు ముస్లిం బజార్ సాగినబోయిన. సాంబశివరావు ఇంటివద్ద నుంచి షేక్. జానీ ఇంటి వరకు సీసీ రోడ్డు ఏర్పాటుకు ఎజెండాలో పొందుపరచగా 1వ వార్డు సభ్యుడు కాలే. రాంబాబుతో సహా మిగిలిన సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు. ఈ రోడ్డు గత మూడు సంవత్సరాలనుండి అద్వాన్న స్థితిలో ఉంది గత పాలకులు ఈ రోడ్డు నిర్మాణం పై శ్రద్ధ చూపలేదు నూతన పాలకవర్గం సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి, తేజానాయక్ వార్డు సభ్యులు కాలే. రాంబాబు ప్రత్యేక శ్రద్ధ చూపి సీసీ రోడ్డు నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధులను కేటాయించారు. అంతేకాకుండా గ్రామంలో కొర్రపాటి. మురళి ఇంటి వద్ద నుంచి ఆదినారాయణ బాట వరకు అలాగే ఆదినారాయణ ఇంటివద్ద నుంచి తేజానాయక్ ఇంటి వరకు సీసీ రోడ్డు సైడ్ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ సభ్యులు తీర్మానం చేశారు.సుద్దగుంతల కాలనీ నందు తోటకూర. వెంకటేశ్వర్లు ఇంటి వద్ద సైడ్ కాలువల నిర్మాణనికి అదే కాలనీలో బాలకృష్ణ ఇంటివద్ద సైడ్ కాలువల నిర్మాణానికి సభ్యులు ఆమోదం తెలిపారు. ఇలా పలు అభివృద్ధి పనులకు పంచాయతీ పాలకవర్గం ఆమోదం తెలిపింది. పంచాయతీ పరిధిలో తాగు నీటి ఇబ్బంది ఉన్న రెండవ వార్డు నందు జెండా చెట్టు వద్ద నూతన బోరు మోటార్ నాలుగవ వార్డు నందు కంప. నాగరాజు ఇంటి వద్ద బోరు మోటార్ ఏర్పాటుకు సభ్యులు ఆమోదం తెలిపారు. కారంపూడి అంకాలమ్మ గుడి ముందు రోడ్డు మీద ఉన్న తాత్కాలిక షాపులను వెంటనే తొలగించాలని పంచాయతీ వార్డు సభ్యులు సభ దృష్టికి తేవటంతో సదరు ప్రాంతాన్ని పరిశీలించిన పాలక వర్గం రెండు రోజుల్లో షాపులను తొలగించాలని ఆదేశాలు జారీ చేసింది. గ్రామంలో వివిధ ప్రాంతాలలో గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఈ సమావేశంలో ఉపసర్పంచ్ నురే. అంకారావు,పంచాయతీ వార్డు సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గఫ్ఫారి అండ్ సన్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి :పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. షేక్. పెద్ద గఫ్ఫారి అండ్ సన్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ ను ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కట్ చేసి తినిపించారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబాని యూత్ సభ్యులు జానీ బాష ,సుబాని ,ఎస్టీ సెల్ దేవరకొండ కోటేశ్వరరావు ,కాలేష ,బాషా, సందాని ,జాన్ షైదా, అసమతుల్లా పాల్గొన్నారు.



## పెరిగిన పెట్రోల్, డీజిల్ రేట్లు తగ్గించాలి



నరసరావుపేట, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: ఏఐసిసి అధ్యక్షురాలు శ్రీమతి సోనియా గాంధి , పిసిసి అధ్యక్షులు డా. సాకే శైలజానాథ్ ఇచ్చిన పిలుపు మేరకు నరసరావుపేట డీసీసీ ప్రెసిడెంట్ అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో పెట్రోల్, డీజిల్ మరియు నిత్యావసర సరుకుల ధరల పెరుగుదల విషయములో క్రమ బద్ధీకరించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫల మైనవి అని నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ముఖ్యం గా పెట్రో ధరలు పెరుగుదల సెంచరీ దాటి సామాన్య ప్రజలకు అత్యంత బారముగా మారినక్రమంలో నరసరావు పేట లోని పల్నాడు రోడ్డులోని పెట్రోల్ బంక్ ముందు నిరసన కార్యక్రమం చేయడమైనది. ఈ సందర్భముగా అలెగ్జాండర్ మాట్లాడుతూ ఈ రోజున బీజేపీ ప్రభుత్వం పరిపాలనను దేశములోని అన్ని ప్రధాన రాజకీయపార్టీలైన వారు వ్యతిరేకిస్తున్న తరుణంలో మన రాష్ట్రములో ఆదికార వైసీపీ , ప్రతిపక్ష టీడీపీ లు పోటీ పడి మోడీ ప్రభుత్వము నకు మద్దతు తెలియ చేయడము చాలా శోచనీయమని ,ఇందుమూలము గా అలెగ్జాండర్ చెప్పేదేమిటంటే రాష్ట్రములోని అన్ని పార్టీలు కలసి పోరాటము చేసి ధరలు తగ్గించే దానికి కృషి చేయాలని కోరారు,తద్వారా ప్రజల ఇబ్బందులను తగ్గించ వచ్చని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ నాయకులు ఎస్.ఎం. భాష,సోషల్ మీడియా పులిరాజు, జిల్లా కోశాధికారి సీదా కృష్ణా,యూత్ కాంగ్రెస్ నాయకులు నాగేంద్ర, భాష పీర్,దేవానంద్,నటరాజ్,ఎస్.సి నాయకులు కొండలు,రమేష్,కాజా, బాబీ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయలను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించిన యంపిడిఓ-డీజే నాయక్



బెల్లంకొండ: (ప్రజా పాలన) మండల పరిధిలోని న్యూ చిట్యాల. కంది పాడు. చంద్రాజుపాలెం గ్రామాల సచివాలయాలను శుక్రవారంనాడు బెల్లంకొండ ఎంపీడీవో డీజే నాయక్. ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు డీజే నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అర్హులైన వారందరికీ జగనన్న తోడు. వైయస్సార్ చేయూత .వాహనమిత్ర. పింఛన్లు. అన్ని పథకాలను అర్హులైన వారికి అందించాలనీ వారు అధికారులకు తెలియజేశారు ప్రతి ఒక్క సచివాలయాల నందు నోటీసు బోర్డులో వైయస్సార్ చేయూత అర్హుల జాబితాను సోషల్ ఆడిట్ నిమిత్తం ప్రచురించడమైనదనీ వారు తెలిపారు ఈ సందర్భంగా కొంతమంది సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించకుండా విధులకు డుమ్మా కొట్టడం గమనించడం జరిగిందని కావున ఈ పరిస్థితి పునరావృతం కాకుండా సచివాలయ సిబ్బంది చూసుకోవాలనని లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు.

## అనారోగ్యంతో ఉన్న పూర్వవిద్యార్థినికి అధ్యాపకులు.. సాయం



గన్నవరం, జూన్11 (ప్రజాపాలన):పక్షవాతం తో బాధ పడుతూ , వైద్యం చేయించుకోడానికి డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న అల్లాపురానికి చెందిన కళాశాల పూర్వ విద్యార్థిని ఒ.నాగకుమారికి అధ్యాపకులు సేకరించిన రూ.25 వేలు శుక్రవారం అందించారు. సర్పంచ్ డి.వెంకన్న బాబు చేతుల మీద గా అధ్యాపకులు ఆమెకు ఇచ్చారు. కళాశాల అధ్యక్షులు వెంకట్ అధ్యాపకులను అభినందించారు. సర్పంచ్ వెంకన్నబాబు మాట్లాడుతూ దళిత కుటుంబానికి చెందిన నాగకుమారిని ఆదుకున్న దాతల స్ఫూర్తితో మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మనసున్న మారాజులు మాస్టార్లు అని కొనియాడారు. బాధితురాలు తల్లి మరియమ్మ కన్నీటి తో దాతలకు అభినందనలు చెప్పారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు విజయభాస్కర్, వేణుమాధవ్, ఉప సర్పంచ్ ఆవుటప?ల్లి శివ ప్రసాద్., కళాశాల ఉద్యోగులు దేవరపల్లి ఏసుబాబు పాల్గొన్నారు. వైద్య ఖర్చులు నిమిత్తం సాయం అందించినట్లు ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు తెలిపారు.

## 45సంవత్సరాల వయసు ఉన్న ప్రతి ఒక్కరూ వ్యాక్సిన్ వేయించుకోవాలి



గన్నవరం, జూన్11(ప్రజాపాలన ప్రతినిధి):అల్లాపురం గ్రామంలో సచివాలయంలో కృష్ణాజిల్లా కలెక్టర్ నివాస్ ఆదేశాల మేరకు సర్పంచ్ డొక్కు సాంబశివ వెంకన్నబాబు ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం10. గంటలకు 45 సంవత్సరాలు నిండి ఉన్న వాళ్లకు వాక్సన్ 20 మందికి మరియు 5సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లల తల్లులకు వాక్సన్ వేయడం జరిగింది . ఈ కార్యక్రమం అల్లాపురం ఎ ఎన్ యం శ్రీదేవి,ఆశ వర్కర్ సుజాత,పంచాయతీ వివో కోటేశ్వరావు సచివాలయం సిబ్బంది కుమార్,సాయిరాం వాలెంటర్లు అందరి సహకారంతో జరిగింది.

## అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాస్కులు మరియు శానిటైజర్లు పంపిణీ

వత్సవాయి11జూన్(ప్రజాపాలన) మండల పరిధిలో ని మక్కపేట గ్రామ సచివాలయం సిబ్బంది కి గ్రామ వాలంటీర్లకు ఆశ వర్కర్లకు గ్రామ శానిటేషన్ వర్కర్లకు అక్షర ఫౌండేషన్ అధినేత జంగాల రవీంద్రబాబు ఎం ఎస్(యూఎస్ ఏ) పిలుపుమేరకు అక్షర ఫౌండేష న్ ప్రతినిధి కాకనబోయిన చైతన్య చేతుల మీదగా మా స్కులు మరియు శానిటైజర్ లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ప్రస్తుతం గ్రామంలో నెలకొన్న పరిస్థితు ల దృష్ట్యా గ్రామానికి సేవలందిస్తున్న సచివాలయం సిబ్బందులు వాలంటీర్లు శానిటేషన్ వర్కర్లు ఆశా వ ర్కర్లు సేవలను గుర్తించి తమ వంతు సహకారంగా శా నిటైజర్ లు మాస్కులు పంపడం జరిగిందని చైతన్య తెలియజేశారు. మక్కపేట గ్రామ సచివాలయంలో జ రిగిన ఈ కార్యక్రమంలో మక్కపేట గ్రామ సర్పంచ్ గు డేటి సారమ్మ , పంచాయతీ సెక్రెటరీ సంక్రాంత్రి ,వీఆ ర్వో సుభాని ,గ్రామ సొసైటీ అధ్యక్షులు కనగాల రమే ష్,యజ్ఞ నారాయణ శర్మ , వత్సవాయి మండలం బీ సీ సంఘం అధ్యక్షులు భట్టు భాస్కర్ రావు ,మామిళ్ళ పల్లి అప్పారావు,కొండబోలు నారాయణ, మద్రి జాన య్య,సచివాలయ, వాలంటీర్ల సిబ్బంది మరియు గ్రా మ నాయకులు శానిటేషన్ వర్కర్లు ఆశా వర్కర్లు పా ల్గొని అక్షర ఫౌండేషన్ బృందానికి ప్రత్యేక అభి నంద నలు తెలియజేశారు.



# ప్రజలకు మెరుగైన అభివృద్ధి అందించడమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం

వడ్రంగి కార్మికులకు నూతన భవనాలు ఏర్పాటుకు హామీ దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు

కాల్వ వెంబడి గ్రీనరీ అభివృద్ధి చేస్తాం- నగర పాలక సంస్థ కమిషనర్



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:అమరావతి పేరుతో రాష్ట్ర ప్రజలని, పేదలకు ఇల్లు కటిస్తాన్ని మాజీ సీఎం చంద్రబాబు మోసం చేశాడని దేవదాయ శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీఎం జగన్ పై విమర్శలు చేసే నైతిక హక్కు చంద్రబాబుకు లేదన్నారు. నగరంలో ప్రజలకు మెరుగైన అభివృద్ధి,సేవలు అందించడంలో భాగంగా శుక్రవారం నగర పాలక సంస్థ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఐ.ఏ. ఎస్ తో కలిసి నగరంలో పలు ప్రాంతాలు పర్యటించారు.. గడపగడపకు వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు. పశ్చిమ నియోజకవర్గంలో బాప్టిస్టు పాలెం 35వ డివిజన్లలో అభివృద్ధి పనులను మంత్రి పరిశీలించారు. పూర్ణనంద పేట లో ఎప్పటినుంచో నివసిస్తున్న వడ్రంగి కార్మికులకు నూతన భవనాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. 35వ డివిజన్ ను మోడల్ డివిజన్ గా అభివృద్ధి చేస్తామన్నారు. మున్సిపల్ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ చక్కల బజార్ లోని పేద ప్రజలకు నూతన గృహ నిర్మాణం కోసం ప్రభుత్వానికి నివేదిక ఇచ్చి, అనుమతులు రాగనే పనులు ప్రారంభిస్తామన్నారు. కాల్వ ప్రక్కన ఉన్న ప్రాంతాన్ని గ్రీనరీ అభివృద్ధి చేస్తామన్నారు. అదే విధంగా ఈ ప్రాంతంలో అర్బన్ హెల్త్ సెంటర్ ఏర్పాటుకు స్థానికులు కోరుతున్న విషయాని 35 డివిజన్ కార్పొరేటర్ బాలసాని మణెమ్మ తెలిపిన దానిపై డివిజన్ పరిధిలో అందుబాటులో గల భవనము / స్థలములను పరిశీలించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.నారాయణ మూర్తి, హెల్త్ ఆఫీసర్ డా. టి.సురేష్ బాబు, ఉద్యానవన శాఖాధికారి జె.జ్యోతి, వాటర్ సప్లై అధికారులు మరియు బాలసాని కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో మాస్కులు అందజేత



మాచర్ల. జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మాచర్ల టౌను మరియు రూరల్ పోలీసు స్టేషన్లలో 300 మాస్కులు అందజేసినట్లు ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం 12 గంటలకు మెట్టు గోవిందరెడ్డి స్వయంగా పోలీస్ స్టేషన్ కు వెళ్లి, టౌను సిఐ ఎస్.రాజేశ్వరరావు, రూరల్ సీఐ భక్తవత్సల రెడ్డి కి అందజేసినట్టు తెలిపారు. వెంటనే వారు కానిస్టేబుల్ అందరికీ పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐలు మాట్లాడుతూ మెట్టు గోవిందరెడ్డి కరోనా విషమ పరిస్థితులలో మాస్కులు పంపిణీ చేయటం చాలా ఆనందదాయకం అన్నారు. అంతేకాకుండా మెట్టు గోవిందరెడ్డి నిత్యం మూడు పూటలు వృద్ధులకు, అనాధలకు, కరోనా పేషెంట్ లకు అన్నదానం చేయటం, అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, పిల్లలకు దూరంగా ఎక్కడో ఉద్యోగాలు చేస్తున్న వారి తల్లిదండ్రులకు మెడికల్ కిట్లు అందించడం, వ్యాక్సిన్ వేయించుట, కరోనా పరీక్షలు నిర్వహించుట, ఆహారం అందించుట, ఎలాంటి సేవలు అవసరం గుర్తించి అలాంటి సేవలు అందించటం, ఆయనలో నిండిన దేశ భక్తికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ ఐ. మోహన్, చెన్నకేశవులు, రూరల్ ఎస్ఐ. ఉదయలక్ష్మి, శ్రీనివాస రావు, మరియు గాజుల నరసింహారావు, సంగీత విద్వాంసులు ఎస్ కె లాల్ సాహెబ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు అన్నదానం



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని 21 వ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ నయీమ్ భాష ఆధ్వర్యంలో నిడుబ్రోలు రైల్వేస్టేషన్ సమీపంలో, మైనార్టీ నేత నాజర్ ఆధ్వర్యంలో అమ్మ సేవ నిలయంలో పేదలకు అనాధలకు శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నయీమ్ భాష మాట్లాడుతూ టిడిపి కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో వైసిపి జెండాను ఎగురవేసిన స్థానిక శాసనసభ్యులు కిలారి వెంకట రోశయ్య రెండు సంవత్సరాల కాలంలోనే పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తన సత్తాను చాటారని అన్నారు. రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాల ద్వారా పార్టీని మరింత బలోపేతం చేస్తారని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమాల్లో వైయస్సార్ సిపి నాయకులు ఖయ్యుం, సుభాని, షేక్ రఫీ బీసీ నాయకులు కృష్ణ, మరియు 21వ వార్డు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన ఎమ్మెల్యే కిలారి జన్మదిన సంబరాలు

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య జన్మదిన వేడుకల సంబరాలు శుక్రవారం మిన్నంటాయి. నిడుబ్రోలు లోని గోతాల స్వామి ఆశ్రమానికి చేరుకొన్న ఎమ్మెల్యే కిలారి రోశయ్య అనాధలకు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పార్టీ అభిమాని గోపి ఏర్పాటుచేసిన కూరగాయల పంపిణీని ఓరి బిజీ సమీపంలో ప్రారంభించారు. ఇక్కడ నుంచి ఆర్టీసీ డిపోలో కేక్ కటింగ్ అనంతరం పార్టీ కార్యాలయానికి ఎమ్మెల్యే చేరుకున్నారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో,మండలంలోని వివిధ గ్రామాల్లో మిఠాయిలు పంపిణీ చేసిన నాయకులు కార్యకర్తలు పొన్నూరులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి పెద్దఎత్తున తరలివచ్చారు. కార్యాలయం వద్ద ఉన్న ఎమ్మెల్యే కిలారి కి అభినందనలు వెల్లువ కురిపించారు. గజమాలతో దుస్సాలువలతో సత్కరించారు. ఎమ్మెల్యే ను అభినందించిన వారిలో తహశీల్దార్ డి.పద్మనాభుడు, మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, వైకాపా నాయకులు నాజార్, ఖయ్యాం, సుభాని, జాని, కోటా శ్రీనివాసరావు, రూత్ రాణి, సైపుల్లా, కార్యకర్తలు, వివిధ గ్రామాల సర్పంచ్ లు వున్నారు.



## విద్యుత్ శాఖ నిర్లక్ష్యం - లక్షల్లో ఆస్తినష్టం:లైన్ మేన్ దీనికి కారణం అంటున్న గృహ యజమాని



వత్సవాయి న్యూస్ (ప్రజాపాలన ప్రతినిధి) : విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి లక్షల రూపాయలు నష్టపోయిన సం ఘటన మండల కేంద్రమైన వత్సవాయిలో చోటుచేసుకుంది, బాధితుడు తెలిపిన సమాచారం మేరకు, దబ్బాకు పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పం డగ శ్రీనివాసరావు మండల కేంద్రమైన వత్సవాయి లో నూతన గృహానికి కట్టుకొని నివాసం ఉంటున్నారు, నూతన గృహంలో విద్యుత్ మీటర్లు బిగించినప్పటి నుండి కరెంటు ఎక్కువ మరియు తక్కువ వస్తుందని ,మరియు తనకు సప్లై వచ్చే తీగల వద్ద చెట్టుకొమ్మలు తరచూ ఆ వైర్లకు తగ్గడం వల్ల ఇంటిలో షార్ట్ సర్క్యూ ట్ అవుతుందని, పండగ శ్రీనివాసరావు వత్సవాయి లైన్మెన్ కోటేశ్వరరావు కు అనేకమార్లు మొరపెట్టు కు న్న అవేవి పట్టించుకోకుండా ఉండడం వల్లే లక్షల రూ పాయల ఆస్తినష్టం జరిగిందని ఆయన ఆరోపిస్తున్నా రు, రెండు ఏసీలు , వాషింగ్ మెషిన్ , లైట్లు, ఫ్యాన్లు సుమారు మూడు లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగి న విషయం గతంలో తెలిసిందే , అంతేకాకుండా శుక్ర వారం నాడు మరల షార్ట్ సర్క్యూట్ అయి ఏసీలు, వాషింగ్ మిషన్ లు, ఫ్యాన్లు, కాలిపోయాయి అర్ధరాత్రి పూట బాంబు పేలిన శబ్దం మాదిరిగా పెద్ద పెద్దగా శబ్దాలు రావడంతో ఇంటిలో నుంచి ప్రాణాలను అర చేతిలో పెట్టుకుని బయటకు పరిగెత్తుకుంటూ వచ్చా మనిఆయన అన్నారు, గతంలోనూ మూడు లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగింది మరల శుక్రవారం నా డు కూడా లక్షల రూపాయల ఆస్తినష్టం జరిగింది గ తంలో ఏ .ఈ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయవల సిందిగా కోరి మరల లైన్ మెన్ పై డి ఈ కు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా సంబంధిత శాఖ అధికారులు , లై న్ మెన్ పై ఎటువంటి చర్యలు తీసుకోలేదు మూడు నెలల కాలంలో మూడు సార్లు లక్షల రూపాయల న ష్టం నష్టం జరిగిన పట్టించుకునే అధికారులే లేకపో యారు, లైన్ ఇన్స్పెక్టర్ మరియు వత్సవాయి ఏఈ ల పై లైన్ మెన్ పై సంబంధిత శాఖ అధికారులు ఎం క్వయిరీ చేసి జరిగిన న నష్టపరిహారాన్ని వారి ద్వా రా గానే ఇప్పించాలని పండగ శ్రీనివాసరావు డిమాం డ్ చేశారు, మరియు వీరి పై ఉన్నతాధికారులకు ఫి ర్యాదు చేస్తానని పాత్రికేయులకు తెలిపారు.

## తప్పిపోయిన పిల్లల్ని తల్లిదండ్రులకు అప్పగింత

కందుకూరు,జూన్11(ప్రజాపాలన ప్రతినిధి ): కందుకూరు నుంచి కనిగిరి వెళ్లిన 3గురు చిన్నారులను సీఐ శ్రీరామ్ ఆధ్వర్యంలో 4 బృందాలు గా పోలీసులు దర్యాప్తు చేశారు. పిల్లల్ని చేరదీసి పోలీసులకు ఆటోడ్రైవర్ బాబుఅప్పగించారు.పట్టణంలోని ఎఎంసి మార్కెట్ యార్డ్ సమీపంలో నివసిస్తున్న సంచార జాతుల వారికి చెందిన 3 గురు చిన్నారులు (నాగులూరి అనిత 10, గురునాధం ఏసమ్మ,8, గురునాధం యోహాన్, 8) గురువారం ఉదయం 11 గంటల సమయంలో వారి అమ్మమ్మ ఊరెళ్తున్నందున ఆమె తో పాటు పట్టణంలో ని పామూరు బస్టాండ్ వరకు వచ్చారు. ఆమె ఆటో ఎక్కి వెళ్లిపోగా,ఈ చిన్నారులు తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో దారి మర్చిపోయారు. కనిగిరి రోడ్డు వైపు వెళ్లి సాయంత్రానికి కనిగిరికి చేరుకున్నారు. అక్కడ ఆటో నడిపే డ్రైవర్ బాబు వారిని గుర్తించి, చేరతీశారు. పిల్లల ఆచూకీ తెలియని తల్లిదండ్రులు గురువారం రాత్రి పట్టణ పోలీసులను ఆశ్రయించడం తో సీఐ వి. శ్రీరామ్ పట్టణ ఎస్ఐ తిరుపతి రావు, ట్రైనీ ఎస్ఐ కృష్ణపవని, ట్రాఫిక్ ఎస్ఐ హరిబాబు, ఉలవపడు ట్రైనీ ఎస్ఐ సుదర్శన్ లను 4 బృందాలుగా ఏర్పాటు చేసి దర్యాప్తు చేయించారు. చుట్టుపక్కల పోలీసులను అలెర్ట్ చేశారు. ఆటో డ్రైవర్ బాబు తన వద్ద పిల్లలున్న విషయాన్ని కనిగిరి పోలీసులకు తెలిపాడు. అప్పటికే పిల్లలు మిస్సైనట్లు కందుకూరు నుంచి ఫిర్యాదు ఉండడంతో కందుకూరు పోలీసులు కు సమాచారం ఇచ్చారు.. శుక్రవారం ఉదయం పిల్లల్ని కందుకూరు తీసుకొచ్చి సీఐ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. ఆటోడ్రైవర్ కు సీఐ రివార్డు అందజేశారు.

## రిమ్స్ వైద్యశాలలో సమస్యలను ఎంపి శ్రీనివాసుల రెడ్డి పరిష్కరిస్తారు-మాగుంట రాఘవ రెడ్డి



ఒంగోలు, జూన్11(ప్రజాపాలన ప్రతినిధి ): ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను ఎంపి శ్రీనివాసులు రెడ్డి పరిష్కరిస్తారని ఆయన తనయుడు రాఘవరెడ్డి చెప్పారు. ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి సూచనలు,సహకారంతో వీలైనంత త్వరలో పరిష్కరిస్తామని మాగుంట రాఘవరెడ్డి తెలిపారు. ఒంగోలులోని రిమ్స్ వైద్యశాలలో రిమ్స్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీరాములు, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మురళి,ఆర్.ఎం వేణుగోపాల్ రెడ్డి,మాజీ నోడల్ అధికారి రిచర్డ్స్ మరియు వైద్య సిబ్బందితోశుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రిమ్స్ లో ప్రస్తుతం ఉన్న ప్రధాన సమస్యలు,సెకండ్ వేవ్ పరిస్థితి,థర్డ్ వేవ్ కి ముందస్తు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి,అలాగే అన్నితరగతుల ఉద్యోగులు మరియు వైద్య సిబ్బంది సమస్యలను ఆడిగితెలుసుకున్నారు.వైద్యశాలలో వైద్యులు,ఫిజియో తెరిపిస్ట్,నర్సులు,ఇతర శాఖల సిబ్బంది సరిపోయినంత మంది లేరని రాఘవ రెడ్డి దృష్టికి వైద్యాధికారులు తీసుకువచ్చారు. అలాగే హాస్పిటల్ లో వైద్యులతో పాటు అన్ని శాఖల సిబ్బందికి ప్రత్యేకంగా క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించాలని,మాస్కులు, గ్లౌజులు,మాల్స్ సరిపోయినన్ని లేనందున,సమకూర్చాలని కోరారు. వీలయినంత త్వరగా నాన తో చర్చించి సమకూరుస్తామని ఈసందర్భంగా వారికి హామీ ఇచ్చారు. ప్రస్తుతం 6 కె.ఎల్ లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ స్వంత నిధులతో ప్రత్యేకంగా తెప్పించి రిమ్స్ కి అందజేసినట్లు రిమ్స్ లో ప్రతి సమస్యను పరిష్కరిస్తామని,రిమ్స్ లో ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తానని రాఘవ రెడ్డి వారికి హామీ ఇచ్చారు. అనంతరం రిమ్స్ వెనుక వైపు నూతనంగా నిర్మిస్తున్న 600 బెడ్లు ఉంచగలిగే రెండవ జర్మన్ భారీ షెడ్ ఏర్పాట్లను పరిశీలించారు. రెండవ జర్మన్ భారీ షెడ్ లోకి అవసరమైన వసతులతో కూడిన పరికరాల ఏర్పాటుకు సహకరిస్తామని రాఘవ రెడ్డి గారు తెలిపారు.

## కోవిడ్ రక్షణ పరికరాలు అందచేత



వేటపాలెం, జూన్ 11 (ప్రజాపాలన): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అసిస్ట్ సంస్థ సుమారు 3,50,000/- విలువైన కోవిడ్ రక్షణ పరికరాలను శుక్రవారం అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ ఎం రోశయ్య ముఖ్య అతిధిగా పాల్గొని వైద్య సిబ్బందికి కోవిడ్ రక్షణ పరికరాలను అందచేయడం జరిగింది. ఈ సందర్భంగా అసిస్ట్ ఏరియా కో ఆర్డినేటర్ దుర్గరాణి మాట్లాడతూ వైద్య ఆరోగ్య సిబ్బంది కోవిడ్ బాధితులకు అందిస్తున్న సేవలను దృషిలో ఉంచుకొని వారికీ తమ వంతు సహాయంగా ప్రసుత కాలంలో ఉపయోగపడే పిపిఈ కిట్లు, ఫేస్ షీల్డ్, పల్స్ అక్సిమీటర్, సెలైన్ స్టాండ్స్, ఫింగర్ ట్రిప్ పల్స్, సానిటైజ్ జెల్స్, బ్లడ్ ప్రజర్ మానిటర్, మాస్క్ లు మొదలైనవి అందించడం జరిగిందన్నారు. అసిస్ట్ సంస్థ ప్రతి గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యధికారి ఎం ప్రభాకర్ రావు, అసిస్ట్ డిప్యూటి డైరెక్టర్ రామారావు, మురళి, నరసింహారావు, శ్రీదేవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీకి పకడ్బందీ చర్యలు:ఎమ్మెల్యే మల్లాది



విజయవాడ జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా కష్ట సమయంలో ప్రజలకు ఇంటి వద్దకే రేషన్ అందిస్తోన్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీ ప్రభుత్వమని ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు గారు అన్నారు. ఆంధ్రప్రభ కాలనీలోని ఎమ్మెల్యే గారి కార్యాలయంలో పౌర సరఫరాల శాఖ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. రేషన్ పంపిణీలో నియోజకవర్గ ప్రజలకు ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మల్లాది విష్ణు సూచించారు. కొన్ని ఏరియాలలో రేషన్ ప్రక్రియ మందకొడిగా సాగడాన్ని ఆయన ప్రశ్నించారు. ఈనెల 23 వ తేదీ లోపు ఒక్కో మనిషికి 10 కేజీల బియ్యం పంపిణీని పూర్తి చేయాలని ఎక్కడా అలసత్వం ప్రదర్శించొద్దని హెచ్చరించారు. మరోవైపు 35 నుంచి 70 మధ్య వయస్సులో ఒంటరిగా జీవించే వారు వేరుగా కొత్త కార్డు దరఖాస్తు చేసుకునేందుకు సచివాలయాలను ఆశ్రయించాలని సూచించారు. ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వార్డు వాలంటీర్లు, స్థానిక వైసీపీ కార్పొరేటర్లను సంప్రదిస్తే సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ ఓ సర్కిల్ 2, 3 కోమలి పద్మ, సర్కిల్ 1 డిప్యూటీ తహసీల్దార్(సివిల్ సప్లయిస్) శ్రీలక్ష్మి, ఆర్ ఐలు(సివిల్ సప్లయిస్) పాల్గొన్నారు.

## ఎస్సీ మహిళపై అధికార పార్టీ నాయకులు దాడి



దుర్గి, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: దళిత మహిళ భూమిని ఆక్రమించుకోవడమే కాక ఆ భూమి దగ్గరికి వచ్చిన దళిత మహిళ మీద విచక్షణారహితంగా దాడి చేసి ఆమె బట్టలు చింపి అవమాన పరచి దుర్మార్గంగా ప్రవర్తించిన నాలిశీను , నాలి.రామయ్య, కందుకూరి వెంకయ్య అనువారు అంతేకాకుండా మళ్లీ భూమి దగ్గరకు వస్తే చంపేస్తామని బెదిరించి మహిళ ని వాళ్ళ తమ్ముడు కొట్టడం జరిగింది అడిగొప్పల లో అధికార పార్టీ చోటా నాయకులు భూకబ్జాలు పాల్పడుతూ అడ్డు వచ్చిన వారిని విచక్షణారహితంగా దాడి చేసి చంపటానికి ప్రయత్నిస్తున్నారు దయచేసి పోలీసు వారు అందరు రక్షణ కల్పించాలని మహిళా వేడుకుంటుంది. గతంలో ఉన్న ఎస్సైగా ఎస్ఐ రామాంజనేయులు గారికి ఈ స్థల వివాదం విషయమై అనేకసార్లు విన్నవించుకున్నా సార్ పట్టించుకోలేదు అని నా మీద దాడి చేస్తారని చెప్పుకుని పలుమార్లు వేడుకుంది అయినా పట్టించుకోలేదు ఇప్పుడు దాడి చేసి నన్ను చంపటానికి చూసి నా బట్టలు తీసి నన్ను అవమాన పరిచారు నేను అడిగొప్పల గ్రామం పని చేస్తున్నాను అని కూడా చూడకుండా నాపై దాడి చేశారు, నా స్థలంలో కట్టడాలు నిర్మించాలని ప్రయత్నిస్తారని తెలుసుకొని నేను వెళ్లి అడగగా నా పై విధంగా దాడి చేయడం జరిగింది, ఇదంతా అధికార పార్టీ చోటా నాయకులు నాలి రామయ్య యాదవ, శీను యాదవ, కందుకూరి వెంకయ్య నాపై దాడి చేయడమే కాక అడ్డు వచ్చిన నా తమ్ముడు పై కూడా దాడి చేయడం జరిగింది దయచేసి నాకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరుకుంటున్నాను.

## కార్యకర్తలకు అండగా ఉంటా :నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట. ప్రజాపాలన :లికరోనా కష్టకాలంలో ఇబ్బందులు పడుతున్న టిడిపి కార్యకర్తలకు అండగా ఉంటానని నరసరావుపేట నియోజకవర్గ టిడిపి ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు అన్నారు. రొంపిచర్ల మండలంలోని వి-రెడ్డిపాలెం,విప్పర్ల,అచ్చయ్యపాలెం గ్రామాలలో గురువారం సాయంత్రం డా.చదలవాడ అరవింద బాబు విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలకు విచ్చేసిన ఆయనకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. విప్పర్ల-రెడ్డిపాలెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి సీనియర్ నాయకులు అల్లటిపల్లి నాగిరెడ్డిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విప్పర్ల గ్రామంలో టిడిపి నాయకులు, కార్యకర్తలతో పర్యటించి గ్రామంలో నెలకొన్న సమస్యలు గురించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు, టిడిపి అభిమానులు ఏర్పాటు చేసిన హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం అచ్చయ్యపాలెం గ్రామంలో పర్యటించి. ఆ గ్రామంలో ఇటీవల మృతి చెందిన టిడిపి కార్యకర్త గాడిపర్తి నాగయ్య మరియు ఆర్థిక ఇబ్బందులో ఉన్నా కంచర్ల వెంకటరత్నం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయా కుటుంబ సభ్యులకు నగదు సహాయం,నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా డా.చదలవాడ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు,కార్యకర్తలు కృషి చేసి నారా చంద్రబాబు నాయుడు గారిని అధికారంలోకి రావడానికి కృషి చేయాలని అన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన సాగిస్తున్న సీఎం జగన్ కు ప్రజలు తప్పకుండా చరమగీతం పాడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు మందలపు వెంకటరావు,వేదరవెట్ల నాగేశ్వరరావు,ఇమ్మడిశెట్టి కాశయ్య, వనిపెంట పిచ్చిరెడ్డి,లింగాల రామాంజనేయులు,చల్లా సుబ్బారావు,యంపరాల ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు పంట సాగు హక్కు పత్రం పొందాలి: తహసిల్దార్



వేటపాలెం, జూన్ 11 (ప్రజాపాలన): భూములను కౌలుకు తీసుకుని సాగు చేసే ప్రతి రైతు పంట సాగు హక్కు పత్రం పొందాలని తహసిల్దార్ కె ఎల్ మహేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ హాల్ నందు మండల పరిధిలోని విఆర్ఓ, విఆర్ఎ లకు సిసిఆర్సి కార్డు గురించి అవగాహనా కల్పించడం జరిగింది. కౌలు రైతులకు ప్రభుత్వం చేపడుతున్న సిసిఆర్సి కార్డుల వలన కలిగే ప్రయోజనాల గురించి విపులంగా వివరించడం జరిగింది. కౌలు రైతుల సంక్షేమం కోసం జూన్ 14 నుంచి 24 వరకు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల్లో అవగాహన నిర్వహించాలని ఆదేశించడం జరిగిందన్నారు. గ్రామాల్లో పర్యటించి కౌలు కార్డు వల్ల కలిగే ఉపయోగాలను గురించి వివరించాలన్నారు. కౌలు కార్డు ఉన్న రైతులకు బ్యాంకు రుణాలు, వ్యవసాయ శాఖ నుంచి పంటల బీమా, పంట నష్టపరిహారం, మద్దతు ధర, రైతు భరోసా కేంద్రాల నుంచి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కాసయ్య, వ్యవసాయాధికారి ఐ కాశీవిశ్వనాద్, ఆర్ఐ, విఆర్ఓ, విఆర్ఎ లు పాల్గొనడం జరిగింది.

## ఆస్థి పన్ను పెంపుదల జి ఓ 196, 197, 198 లను నిలుపుదల చేయండి

**– రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్.**



అనంతపురం, జూన్ 11, ప్రజాపాలన ప్రతినిధి: అస్తి విలువ ఆధారంగా పన్ను విధుంచుటకై నిర్ణయించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ నిలుపుదల చేయించి, అస్తి విలువ ఆధారంగా పన్ను విధించడాన్ని వ్యతిరేకిస్తూ, పాత పద్ధతి లోనే పన్ను విధించాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం వారు నూతన నగర పాలకమండలి ని విజ్ఞప్తి చేసింది. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు ఎస్. అబ్దుల్ రసూల్, ఫెడరేషన్ అధ్యక్షులు డాక్టర్ యం. సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనాథ్, కోశాధికారి బి. నాగేంద్ర ప్రసాద్ తదితరులు మాట్లాడారు. అనంతపురం నగర పలక సంస్థ కమిషర్ గారి పేరిట 29-5-2021 వ తేదీ నాడు అస్తి విలువ ఆధారంగా పన్నువిధుంచుటకై నిర్ణయించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ విడుదల చేసి ఉన్నారు, అభ్యంతరాలు/సూచనలు/సలహాలు, 30 రోజుల లోపు అనగా 29-6-2021 లోపల లిఖిత పూర్వకంగా తెలియచేయవలనని కోరి ఉన్నారు. ప్రస్తుతం కరోనా(%జూం×ణ%-19) వ్యాధి విజృంభిస్తున్న సమయంలో ప్రజలు ఎవరు బయటకు రాకుండా ప్రభుత్వం కర్ఫ్యూ విధించి ఉన్నారు, ఇలాంటి సమయంలో ఈ డ్రాఫ్ట్ నోటికేషన్ విడుదల చేయడం అన్యాయం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధం. అస్తి విలువ ఆధారంగా అస్తి పన్ను (ఇంటి పన్ను) విధించే విధానాన్ని మేము వ్యతిరేకిస్తూన్నము, ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ కూడా చేస్తున్నాము. పాత పద్ధతి లోనే. అద్దె ప్రాతిపదికన అస్తి పన్ను విధించాలని, ప్రతి పదిత పన్ను పెంపు ప్రక్రియ ను ఆపివేయాలని కోరుతున్నాము. సంవత్సరానికి 15 శాతం చొప్పున ఐదేళ్లు పెంచుకుంటూ పోతే 100 శాతం పెరిగిపోతుంది. ఇదొక కొత్త రకం మాయ. మొదట ముగ్గు లోకి దించి చాప కింద నీరులాగా అమలు చేయడం పాలకుల ఎత్తుగడ. 'చెత్త పన్ను రోజుకు 2 రూపాయలే కదా...3 రూపాయలే కదా.. ఒక టీ తాగినంత ఖర్చు కూడా లేద0టూ ప్రజలకు ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంత అనేది సమస్య కాదు. పారిశధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పన స్థానిక సంస్థల, ప్రభుత్వాల బాధ్యత.

కరోనా రెండో దశ తీవ్రంగా ఉంది. జనం ఆదాయానికి గండి పడింది. కరోనా మూడో దశ ఎలా ఉంటుందోనని ప్రజలు భయాందోళనలో ఉన్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఆదుకోవాల్సిందిపోయి...ఇదే అదనుగా ఖజానా నింపుకోవడంలో బిజీగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను నెల రోజుల్లో 20 సార్లు పెంచింది. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం కోటి యాభై లక్షల మంది పట్టణ ప్రజలపై భారాలు మోపడానికి కత్తులు నూరుతున్నది. ఏనాడు లేనివిధంగా చెత్తపై కూడా పన్ను (సేవా రుసుము) విధించడానికి, అస్తి విలువ ఆధారంగా ఇంటి పన్నులు పెంచడానికి రంగం సిద్ధం చేసింది. ప్రస్తుతం జారీ చేసిన నోటిఫికేషన్ రద్దు చేయించి లేదా అభ్యంతరాలు లిఖిత పూర్వకంగా తెలియ జేయుటకు ఒక నెల రోజులు ( 30 రోజులు) కాల వ్యవధి కాకుండా కనీసం 6 నెలలు వ్యవధి ఇవ్వాలని, మా అభ్యంతరాలను ప్రాపర్టీ టాక్స్ బోర్డ్ కు పంపాలని కోరుతున్నాము. అలాగే వ్యక్తి గతంగా మిమ్మల్ని కలిసి అభ్యంతరాలను తెలియచేసే అవకాశం కల్పించాలని కోరడమైనది.

# అదుపులేని ధరలు అడ్డగోలు పన్నులు:మండల టిడిపి నేత సీతారామిరెడ్డి




బెల్లంకొండ: (ప్రజా పాలన) ప్రస్తుత ప్రభుత్వ పాలనలో అదుపులేని ధరలతో నిరుపేదలు ఎన్నో ఇబ్బందులు పడుతుంటే 2 ఏళ్ల పాలనలో చరిత్ర సృష్టించారని వైసీపీ నాయకులు సంబరాలు పడుతున్నారని వెన్న సీతారామిరెడ్డి విమర్శించారు శుక్రవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అడ్డు అదుపు లేకుండా పన్నులు పెంచుతున్నారాన్నరు ప్రత్యేక హెూదా రాష్ట్ర అభివృద్ధి యువతకు ఉపాధి అన్న వ్యక్తి హెూదా ఊసే ఎత్తడం లేదన్నారు కరోనా వల్ల ఆదాయం పడిపోయిందన్న పెద్ద మనుషులు కోవిడ్ సమయంలో మద్యం పై పెరిగిన ఆదాయం గురించి పెంచిన పన్ను గురించి ఎందుకు మాట్లాడటం లేదన్నారు తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 17 వేల ఎనిమిది వందల ఇరవై ఆరు కోట్లతో అమలు చేసిన 17 సంక్షేమ పథకాలను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం వాస్తవం కాదా అన్నారు పాత పథకాలకు పేర్లు మార్చుడం ఉన్న వాటిని తీసివేయడం మేన సంక్షేమం అనీ ప్రశ్నించారు పేదలకు ఉచితంగా కోవిడ్ చికిత్స అందించలేకపోవటం ప్రభుత్వ వైఫల్యం అన్నారు అప్పుల పెంపుతో ఒక్కో కుటుంబంపై 2.50 లక్షలకు పైగా భారం మోపారన్నారు చంద్రన్న పాలన లో రూ.1500 ఉన్న ట్రాక్టర్ ఇసుక ప్రస్తుత ప్రభుత్వ పాలనలో రూ.5వేలకు పెంచారన్నారు పెంచిన ఇసుక సిమెంటు ధరల వలన భవన నిర్మాణ రంగం కుప్పకూలిందన్నారు 125 రకాల వృత్తులు వ్యాపారులు దెబ్బ తిన్నాయన్నారు రాష్ట్రానికి కొత్తగా పరిశ్రమలు రాలేదు ఉపాధి అవకాశాలు పెరగలేదు ఆదాయ మార్గాలు తిరగ లేదన్నారు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన 46 పథకాలు రద్దు చేయటం దారుణమన్నారు పాత పథకాలకు కొత్త పేర్లు పెట్టి గొప్పలు చెప్పుకుంటున్నారనీ ఎద్దేవా చేశారు అటు తలసరి ఆదాయం టిడిపి హయాంలో రెండు అంకెల ఉండగా ప్రస్తుత ప్రభుత్వంలో 1.03 కీ పడిపోయిందన్నారు అటు సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు అమ్మ ఒడి పేరు చెప్పి 14000 ఇస్తూ నాన్న జేబు నుండి 30 వేల వరకు వసూలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు ఇది చాలదనట్లుగా పన్నులు వేసి ప్రజల జేబులు గుల్ల చేస్తున్నారని వెన్న సీతారామిరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని హితవు పలికారు.

## మలేరియా అవగాహన ర్యాలీ



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి :జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ర్యాలీ చేపట్టారు. పొన్నూరు పట్టణం 23వ వార్డులో పొన్నూరు మలేరియా సబ్ యూనిట్ ఆధ్వర్యంలో "మలేరియా మాసోత్సవ " ర్యాలీ ప్రదర్శన నిర్వహించి ప్రజలకు దోమ కాటు వలన కలిగే మలేరియా, డెంగ్యూ జ్వరము, చికెన్ గునియా, బోధ, మెదడువాపు మొదలగు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ప్రజలు పరిసరాల పరిశుభ్రత తో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించి ప్రతి ఒక్కరు దోమతెరలు వాడి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు . ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి ఎస్. కె. దస్తగిరి, సూపర్వైజర్లు కే. హరి బాబు ,జూ గుంట రాంబాబు, హెల్త్ అసిస్టెంట్లు నబి సాహెబ్ ,జి. కోటేశ్వరావు ఏఎన్ఎం. రత్నకుమారి, వార్డు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## ఇస్మార్ట్ సుందరి హీరోలకు ధీటుగా రికార్డులు బద్దలు..!



టాలీవుడ్ యంగ్ గ్లామర్ క్వీన్ నిధి అగర్వాల్. ఈ ఇస్మార్ట్ బ్యూటీ గురించి తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ముంబైలో సెటిల్ అయినటువంటి ఈ హైదరాబాదీ బ్యూటీ.. టైగర్ ష్రాఫ్ సరసన 'మున్నా మైకెల్' అనే సినిమాతో హీరోయిన్ గా సినీ ప్రయాణం ప్రారంభించింది. డెబ్యూ మూవీలో ఈ గ్లామర్ బ్యూటీని చూసి ప్రతి ఒక్కరు బాబోయ్ అదిరింది అనుకున్నారు. ఎందుకంటే ఫస్ట్ సినిమాలోనే అమ్మడి టాప్ టు బాటమ్ గ్లామర్ షో చేసేసింది. ఆ సినిమా ఆశించినంతగా ఆడలేదు. అలాగే వయ్యారికి అవకాశాలు కూడా రాలేదు. ఇక ఎలాంటి ఆలస్యం చేయకుండా నిధి 'సవ్యసాచి' సినిమాతో తెలుగులో అరంగేట్రం చేసింది.ఆ మూవీ కూడా ఫ్లాప్ అవ్వడంతో అమ్మడు గ్యాప్ తీసుకొని మరీ 'మిస్టర్ మజ్ను' సినిమా చేసింది. ఆఖరికి ఈ సినిమా కూడా ఫ్లాప్. వరుసగా చేస్తున్న సినిమాలన్నీ బోల్తా కొట్టడంతో ఏం చేయాలో తెలియక మరో భారీ విరామం తీసుకొని అమ్మడు.. ఇస్మార్ట్ శంకర్ సినిమా చేసింది. ఈ సినిమాలో మొత్తంగా అందాలు ఆరబోసి మొదటి హిట్ అందుకుంది. ఈ సినిమాతో తెలుగు యువతకు అమ్మడు గ్లామర్ క్వీన్ అయిపోయింది. అయితే సినిమాలు చేస్తోంది కానీ స్టార్డం అందుకోలేకపోతుంది. ఇదిలా ఉండగా.. తెలుగు సినిమాలు యూట్యూబ్ వేదికగా హిందీలో డబ్ అవుతుంటాయని తెలిసిందే. ఈ మధ్యకాలంలో తెలుగులో ఫెయిల్ అయినటువంటి సినిమాలు యూట్యూబ్ లో హిందీ వెర్షన్ కోట్లలో వ్యూస్ తెచ్చుకొని మిలియన్స్ రికార్డులు బ్రేక్ చేస్తున్నాయి.అయితే మాములుగా హీరోయిన్స్ యూట్యూబ్ రికార్డులు బ్రేక్ చేయడం గురించి అరుదుగా వింటుంటాం. కానీ నిధి అగర్వాల్ అలా కాదు. తాను ఇప్పటివరకు చేసిన తెలుగు సినిమాలు అన్నింటితో యూట్యూబ్ లో రికార్డులు నమోదు చేసింది. హీరోయిన్స్ అంటే సాంగ్స్ తో యూట్యూబ్ రికార్డులు కొల్లగొట్టడం చూసాం. కానీ అమ్మడు నటించిన సినిమాలు హిందీ డబ్ వెర్షన్ లో వందల సంఖ్యలో మిలియన్స్ నమోదు చేస్తున్నాయి. ప్రస్తుతం నిధి నటించిన ఫస్ట్ మూవీ సవ్యసాచి 130మిలియన్స్ క్రాస్ చేయగా.. ఇక మిస్టర్ మజ్ను మూవీ 200 మిలియన్స్ కాగా.. నిధి ఫస్ట్ హిట్ ఇస్మార్ట్ శంకర్ మూవీ ఏకంగా 202 మిలియన్స్ క్రాస్ చేసి ముందంజలో ఉంది. ప్రస్తుతం ఈ విషయంలో నిధి కూడా హీరోలకు పోటీగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. అమ్మడి ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇక ప్రస్తుతం నిధి పవన్ కళ్యాణ్ సరసన హరిహర వీరమల్లు సినిమా చేస్తుంది.

## "పుష్ప" పై మరో ఎగ్జైటింగ్ గాసిప్.!




స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా రష్మికా మందన్నా హీరోయిన్ గా నటిస్తున్న లేటెస్ట్ చిత్రం "పుష్ప". క్రియేటివ్ దర్శకుడు సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే ఈ భారీ పాన్ ఇండియన్ చిత్రాన్ని రెండు పార్ట్స్ గా తెరకెక్కిస్తున్నారని తెలియడంతో ఈ చిత్రంపై మరింత ఆసక్తి నెలకొంది. అలా అనేక రకాల ఇంట్రెస్టింగ్ వార్తల నడుమ మరో ఎగ్జైటింగ్ గాసిప్ బయటకి వచ్చింది.దాని ప్రకారం ఈ చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్ కు గాను మెగాస్టార్ చిరంజీవి చిన్న క్యామియో ఎంట్రీ ఇవ్వనున్నారని తెలుస్తుంది. మరి ఒకవేళ ఇదే కనుక నిజం అయితే థియేటర్స్ లో రచ్చ మామూలుగా ఉండదని చెప్పాలి. బన్నీకి చిరు పై ఎంత ప్రేమ ఉందో తెలిసిందే. అలాగే ఇది వరకు చిరు గత కొన్ని సినిమాల్లో అందులోని దేవిశ్రీ ఇచ్చిన సాంగ్స్ కే బన్నీ కనిపించాడు. మరి ఈసారి చిరు వంతు వచ్చిందేమో.. కానీ మరింత గ్రాండియర్ కోసం ఏమో కానీ ఇది కానీ నిజం అయితే మరో లెవెల్ రచ్చ ఉంటుందని చెప్పాలి. ఇది ఎంత వరకు నిజమో కాలమే నిర్ణయించాలి.

## బింబిసార' కోసం ఎన్టీఆర్ అంతకు మించి..!




ఒకప్పటితో పోల్చితే గత కొంత కాలంగా నందమూరి బ్రదర్స్ ఎన్టీఆర్ మరియు కళ్యాణ్ రామ్ ల మధ్య అనుబంధం మరింతగా పెరిగినట్లుగా అనిపిస్తుంది. గతంలోనూ ఇద్దరు సన్నిహితంగా ఉన్నా బయటకు మాత్రం వారి సన్నిహిత్యం కనిపించక పోయేది. కాని వీరిద్దరు ఒకరి సినిమాల్లో మరొకరి ఇన్వాల్వ్ మెంట్ తో ఈమధ్య మరింత క్లోజ్ అయినట్లుగా అభిమానులకు కనిపిస్తున్నారు. కళ్యాణ్ రామ్ ను హీరోగా సక్సెస్ లతో నిలబెట్టేందుకు ఎన్టీఆర్ తనకు సాధ్యం అయినంత వరకు సాయంగా నిలుస్తున్నాడు. అంతే కాకుండా తన ప్రతి సినిమా నిర్మాణ వ్యవహారంలో ముందు ముందు కళ్యాణ్ రామ్ ను ఇన్వాల్వ్ చేయబోతున్నట్లుగా కొరటాల శివ సినిమా ద్వారా చెప్పకనే చెప్పాడు.ఇక కళ్యాణ్ రామ్ ప్రస్తుతం 'బింబిసార' అనే భారీ పౌరాణిక చిత్రంను చేస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమా కోసం కళ్యాణ్ రామ్ అన్ని రకాలుగా చాలా కష్టపడుతున్నాడు. అందుకే అన్న కోసం ఎన్టీఆర్ తనవంతు సహకారంను అందించేందుకు ముందుకు వస్తున్నాడట. ఇండస్ట్రీ వర్గాల ద్వారా అందుతున్న విశ్వసనీయ సమాచారం మేరకు ఎన్టీఆర్ బింబిసార స్క్రిప్ట్ ను ఒకటికి రెండు సార్లు విని పలు మార్పులు చేర్పులు సూచించాడట. దానికి తోడు సినిమాలోని పలు సన్నివేశాల విషయంలో కూడా ఎన్టీఆర్ సూచనలు చేసినట్లుగా చెబుతున్నారు.సినిమాకు సంబంధించి మరో కీలక విషయం ఏంటీ అంటే ఈ ఈసినిమా కోసం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వబోతున్నాడట. సినిమా ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో మొదలు కాబోతుందట. అలా మొదలు అయిన సినిమా ప్రేక్షకులను ఓ రేంజ్ కు తీసుకు వెళ్లబోతుందట. సినిమా మధ్య మధ్యలో కూడా ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఉంటుందని అంటున్నారు. ఇక విడుదల సమయంలో సహజంగానే ఎన్టీఆర్ ప్రమోషన్ కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుంది. మొత్తానికి బింబిసార కోసం ఎన్టీఆర్ అంతకు మించి అన్నట్లుగా తన సహకారంను అందించబోతున్నాడు.

## లక్ అంటే ఈ 'మినీ' హీరోదే



తను నేను సినిమాతో హీరోగా పరిచయం అయిన దివంగత దర్శకుడు శోభన్ తనయుడు సంతోష్ శోభన్ కు ఇన్నాళ్లకు దశ తిరిగినట్లయ్యింది. 2015 లో మొదటి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ యువ హీరో ఇన్నాళ్ల తర్వాత బిజీ అయ్యాడు. ఇటీవల యూవీ క్రియేషన్స్ బ్యానర్ లో వచ్చిన ఏక్ మినీ కథ సినిమా కు మంచి స్పందన వచ్చింది. నటుడిగా సంతోష్ మంచి మార్కులను దక్కించుకున్నాడు. అందుకే ఆయన మరిన్ని సినిమా ఆఫర్లు దక్కించుకున్నాడు. ఇప్పటికి ఇప్పుడు ఆయన చేతిలో రెండు సినిమాలు ఉన్నాయి. మరో రెండు మూడు చర్చల దశలో ఉన్నాయి.ప్రస్తుతం యూత్ ఆడియన్స్ లో మంచి క్రేజ్ ఉన్న దర్శకుడు మారుతి. యూవీ క్రియేషన్స్ వారు మారుతి దర్శకత్వంలో సంతోష్ శోభన్ హీరోగా ఒక సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ ప్రారంభం అయిన ఈ సినిమా ను కేవలం నెలన్నర రోజుల్లో ముగించేయబోతున్నట్లుగా చెబుతున్నారు. ఇదే ఏడాది లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేలా ప్లాన్ చేస్తున్నారు. సంతోష్ కెరీర్ పై ప్రభాస్ ప్రత్యేక శ్రద్దను కనబర్చుతున్నాడు. తన వర్షం సినిమాకు దర్శకుడు అయిన శోభన్ తనయుడు సంతోష్ అవ్వడం వల్ల ప్రభాస్ ప్రత్యేక కేర్ అనే విషయం అందరికి తెల్సిందే.రామ్ చరణ్ మరియు ప్రభాస్ లు ఏక్ మినీ కథ సినిమాకు ప్రమోటర్స్ గా వ్యవహరించారు. ఇద్దరు సినిమాను ప్రమోట్ చేసి హీరో స్థాయిని పెంచారు. దాంతో ప్రస్తుతం ఆయన చేస్తున్న సినిమాలపై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. మారుతి దర్శకత్వంలోనే కాకుండా నందిని రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమాను కూడా సంతోష్ చేస్తున్నాడు. బడా నిర్మాతలు మరియు పెద్ద దర్శకులు ట్యాలెంటెడ్ డైరెక్టర్స్ సంతోష్ కు పిలిచి మరీ ఆఫర్లు ఇస్తున్న ఈ సమయంలో లక్ అంటే సంతోష్ దే అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.


## 'సర్కారు వారి పాట' అప్డేట్స్ పై మేకర్స్ క్లారిటీ..!




కరోనా మహమ్మారి ఫస్ట్ వేవ్ కారణంగా తెలుగు ఇండస్ట్రీలో ఎన్నో మార్పులు జరిగాయి. ప్రస్తుతం కరోనా సెకండ్ వేవ్ వ్యాప్తి చెందుతుండటంతో ఇండస్ట్రీలో మళ్లీ సినిమా కష్టాలు నెలకొన్నాయి. ఇప్పటికే రిలీజ్ అవ్వాల్సిన అన్ని సినిమాలు వాయిదా పడగా.. మరికొన్ని సినిమాలు షూటింగ్స్ ఆపేసి ఇంట్లో కూర్చొనే పరిస్థితి వచ్చింది. ఇలాంటి సమయంలో ఏ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనేది చెప్పడం చాలా కష్టం. అసలు షూటింగ్స్ చేయడమే కష్టంగా కనిపిస్తుంది. కానీ తాజా సమాచారం ప్రకారం.. దేశంలో కరోనా ప్రభావం తగ్గుముఖం పడుతుండటంతో సినిమా షూటింగ్స్ త్వరగా ప్రారంభించే దిశగా మేకర్స్ ఆలోచన చేస్తున్నారు.అయితే సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న 'సర్కారు వారి పాట' సినిమా మేకర్స్ కూడా త్వరలోనే షూటింగ్ ప్రారంభించాలని షెడ్యూల్ రెడీ చేస్తున్నారట. ఇప్పటికే సర్కారు వారి మూవీ వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల అవుతుందని మేకర్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ తాజాగా ఈ సినిమా సంక్రాంతి కాకుండా ఈ ఏడాది చివరిలోనే విడుదల చేసే ప్లాన్ లో మహేష్ ఉన్నట్లు టాక్ నడుస్తుంది. ఎందుకంటే వచ్చే ఏడాది కోసం ఆల్రెడీ మహేష్ త్రివిక్రమ్ సినిమాను లైన్ లో పెట్టేసాడు. అందుకే వీలైనంత త్వరగా సర్కారు పాట ఫినిష్ చేసేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.ఇటీవలే సర్కారు వారి పాట షూటింగ్ జులైలో ప్రారంభం కథనాలు వినిపించాయి. ఈ సినిమాలో మహేష్ పూర్తిగా న్యూ లుక్కులో కనిపించనున్నాడు. మొన్నే అప్డేట్స్ వస్తాయని ఫ్యాన్స్ ఆశించారు. ఆ విషయంలో అభిమానులకి నిరాశే మిగిలింది. కానీ తాజాగా సూపర్ స్టార్ సర్కారు వారి చిత్రబృందం నుండి అధికారికంగా ఓ కబురు పంపారు. ఏంటంటే.. "సర్కారు వారి పాట షూటింగ్ మొదలైన వెంటనే అప్డేట్స్ ఇవ్వడం స్టార్ట్ చేస్తాం. అంతవరకూ అందరూ జాగ్రత్తగా ఉండండి.. కోవిడ్ ప్రోటోకాల్ పాటించండి" అంటూ పిలుపునిచ్చారు. ఆశ్చర్యం అనిపించినా మేకర్స్ ఇచ్చిన అప్డేట్ మాత్రం ఇదే. కాబట్టి సర్కార్ అప్డేట్స్ కోసం ఇంకొంతకాలం ఆగాల్సిందే. ఈ సినిమాలో కీర్తిసురేష్ హీరోయిన్ కాగా.. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ - 14రీల్స్ ఎంటర్టైన్మెంట్స్ తో పాటు మహేష్ కూడా నిర్మిస్తున్నాడు.

## మాజీ విశ్వసుందరి సుష్మితా సేన్ ఖరీదైన ఇంటిని చూశారా?

ఇల్లు చూసి మగువ కళాభిరుచి గురించి చెప్పేయొచ్చని అంటారు. ఇంటిని ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దుకోవడం అన్నది మగువ పని. ఆ మాటకొస్తే విశ్వసుందరిగా కథానాయికగా ఓ వెలుగు వెలిగిన సుష్మితాసేన్ అభిరుచి ఏ రేంజులో ఉంటుందో తన స్వగృహంలో అలంకరణ చూసి చెప్పగలం.సుష్మితా సేన్ తన ఇంటి గురించి అభిమానులకు ఇన్ స్టా వేదికగా క్రమం తప్పకుండా ఫోటోలు వీడియోలను పంచుకుంటారన్న సంగతి తెలిసిందే. సుష్ కు ఇద్దరు దత్త పుత్రికలు ఉన్నారు. రెనీ .. అలీసా తన వారసులు. సుష్మిత ప్రస్తుతం మోడల్ రోహ్మాన్ షాల్ తో సంబంధంలో ఉన్నారు. ముంబై వెర్సోవాలోని సుష్మిత సొంత ఇంటిలోనే వీరంతా నివసిస్తున్నారు. ఈ ఇల్లు ఎంతో కళాత్మకంగా తీర్చిదిద్దినది. ఈ నివాసం సకల సౌకర్యాలతో ఒక స్వర్గంలాంటిదని చెబుతారు. అలాగే కళలపై ఆమెకున్న ప్రేమ ఇంటి లోపలి అలంకరణలో ప్రతిబింబిస్తుంది.సుష్ ఇంట్లో జిమ్.. రీడింగ్ రూమ్.. వంట గది బాల్కనీ సహా ప్రతిదీ కళాత్మకంగా తీర్చిదిద్దినవి. ముఖ్యంగా తన లివింగ్ రూమ్ అలంకరణ మైమరిపిస్తుంది. ఒక అందమైన క్రిస్టల్ షాన్డిలియర్.. భారీ బుద్ధ పెయింటింగ్ .. ఇండోర్ పాకెట్ లో పెట్టిన మొక్కలు గదిలో అలంకరించి కనిపిస్తాయి. చెక్కతో తయారు చేసిన అంతస్తుల గదిలో తోలు కుషన్లతో ఆఫ్-వైట్ తోలు మంచాలు ట్రేలు ట్రింకెట్లతో అలంకరించబడిన విధానం మైమరిపిస్తుంది. కలప తో కాఫీ టేబుల్ కూడా ఆ గదిలో ఉంటుంది. గదిలో ఒక చెక్క పియానో కూడా ఉంది. దానిపై నలుపు బంగారు బుద్ధ బొమ్మ ఉంది.. ఫ్రేమ్డ్ కుటుంబ ఛాయాచిత్రాలతో పాటు.ఆమె భోజనాల గదిని చెక్క ఫర్నిచర్ కళాకృతులతో అలంకరించారు. ఒక చెక్క పురాతన క్యాబినెట్ గదిలో ఒక మూలలో ఉంటుంది. క్రిస్టల్ నక్షత్రాలతో కూడిన షాన్డిలియర్ ఎనిమిది సీట్ల డైనింగ్ టేబుల్ పైన వేలాడుతుంది. నలుపు - తెలుపు రంగులో భారీ పెయింటింగ్ కూడా గదిలో కనిపిస్తుంది. ఈ ప్రాంతం ఆట గదిగా కూడా విశాలంగా మార్చుకునే వెసులుబాటును కలిగి ఉంది.సుష్మితకు కళ పట్ల ఉన్న ప్రేమ గురించి మాట్లాడే సీటింగ్ ఏరియా.. కుమార్తె రెనీకి డాన్స్ స్టూడియోగా కూడానిచేస్తుంది. ఈ ప్రాంతం ఛాయాచిత్రాలు.. శిల్పాలు ఫోటో ఫ్రేమ్ లతో నిండి ఉంది. ఆఫ్-వైట్ మంచం సాధారణ ప్రదేశంలో సెంటర్ స్పాట్ గా ఉంటుంది. ఇక ఇక్కడ కూర్చునే ప్రదేశం రెనీకి డాన్స్ స్టూడియోగా కూడా పనిచేస్తుంది.సుష్మిత ఎల్లపుడూ ఫిట్ గా ఉండటానికి



ఇష్టపడతారు. ఆమె బెడ్ రూమ్ తన జిమ్ కి కావాల్సినంతగా రెట్టింపు అవుతుంది. ఆమె ఒక వీడియోలో పైకప్పులో పొందుపరిచిన చెక్క ప్యానెల్లు కలిగి ఉంది. ఇది కొంతవరకు వాలుగా ఉంటుంది. గోడలలో ఒకదానిపై పుస్తకాలతో పేర్చబడిన ఒక చిన్న పుస్తకాల అర కనిపిస్తుంది. మెత్తటి దిండులతో ఉన్న తెల్లటి మంచం ఒక మూలగా ఉంది. ఆమె నైట్ స్టాండ్ పై మంచం పక్కన ఒక దీపం వెలుగుతూ కనిపిస్తుంది. గదిలో ఒక క్యాబినెట్ కూడా ఉంటుంది. తన గదిలో ఆమె తన వర్క్ స్టేషన్ ను ఒక చెక్క బల్లపై ఐమాక్ తో కలిగి ఉంది.సుష్మిత ఆరోగ్యంగా ఉండటానికి ఇష్టపడతారు .. ఆమె పడకగది తన వ్యాయామ స్టూడియోగా రెట్టింపు అవుతుంది. ఒక అందమైన దీపం ఆమె నైట్ స్టాండ్ పై మంచం పక్కన నిలుస్తుంది. కుటుంబం అంతా ఇక్కడ కలిసి సమయం గడుపుతుంది. రోహ్మాన్- అలీసా ఆ ఇంట్లో ఆడుతూ గడిపేందుకు ఇష్టపడతారు.కెరీర్ మ్యాటర్ కి వస్తే.. గత ఏడాది డిస్నీ ం హాట్స్టార్ సిరీస్ %--%ఆర్య%--%తో సుష్మిత తిరిగి నటిగా ముఖానికి రంగులు వేసుకుంది. లైవ్ సెషన్లో రెండవ సీజన్లో ఎక్కువ భాగం తాను కనిపిస్తానని సుష్మిత తెలిపారు. చిత్రీకరణను తిరిగి ప్రారంభించడానికి ముందు సెకండ్ వేవ్ నుంచి సాధారణ స్థితి కోసం ఎదురుచూస్తున్నామని చెప్పారు.సుష్మిత ఇటీవల తన మిస్ యూనివర్స్ విక్టరీ 27 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. కిరీటం గెలుచుకున్న తరువాత ఆమె హిందీ చిత్ర పరిశ్రమలో చేరి బివి నెం .1 (1999)- సిర్ఫ్ తుమ్ (1999)- ఫిల్హాల్ (2002)- మెయిన్ హూన్ నా (2004)- మైనే ప్యార్ క్యూన్ వంటి చిత్రాలలో నటించింది. ఇప్పటికీ నటిగా కొనసాగుతోంది. అందాల పోటీలకు రాణులను తయారు చేసే శిక్షకురాలిగానూ సుష్మిత కొనసాగుతున్నారు.


PAY BACK TO SOCIETY SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com